ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone, 1343

చందారేట్లు

	పోస్టు లేకుండా ఉపపత్రి	పోస్టు ద్వారా ఉపపత్రి
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజర్ సర్క్యులేషన్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

స్టార్ (లిబర్టీ మేక్)
100% టెరిలిన్ షర్టులు
లభించు చోటు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట విజయవాడ-2.
PRAKASH ARTS.

సంపుటి 5 : : సంచిక 99 | విజయవాడ, అక్టోబర్ 9, 1964 శుక్రవారం | 6 పేజీలు : : 8 పైసలు

"వలస విధానానికి వ్యతిరేకంగా సంఘటిత కృషి అవసరం"

ఇందుకు అలీన రాజ్యాలు చొరవ తీసికొనాలని కయిరో సభలో పలువురి సూచన

బాండుంగ్ సూత్రాలద్వారా ప్రస్తుత సమస్యల పరిష్కారానికి యత్నించాలనికూడా వివరణ

కయిరో, అక్టోబర్ 8—

వలస విధానానికి వ్యతిరేకంగా సంఘటిత కృషి అవసరమని, ఈ విషయంలో అలీన రాజ్యాలు చొరవతీసుకుని యత్నించాలని నిన్న ఇక్కడ జరిగిన అలీన రాజ్యాల శిఖరాగ్ర సభలో పెక్కుదేశాల ప్రతినిధులు పేర్కొంచారు.

ఈ సమావేశంలో చాద్ ప్రతినిధి వర్గం నాయకుడు డాక్టర్ బరోమె ప్రసంగిస్తూ, బాండుంగ్ సూత్రాలను సరిగా వర్తింప చేయడం ద్వారా ప్రస్తుత సమస్యలను పరిష్కరించడానికి కృషి జరగాలన్నారు.

ఎన్‌క్రుమా ప్రసంగం

ఐదుగు దేశాల ఆర్థికాభివృద్ధిని సామ్రాజ్యవాద దేశాలు అటంకపరుస్తున్న కారణంగా ఉద్రిక్త పరిస్థితి తలయెత్తుతున్నదని, అందుచేత వలసతత్వాన్ని నిర్మూలించిన పక్షంలో శాంతి, సుస్థిరతకు అవకాశ మేర్పడ గలదని నిన్న ఇక్కడ జరిగిన అలీన రాజ్యాల శిఖరాగ్ర సభలో ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా పేర్కొన్నారు.

యుద్ధం ప్రజ్వలించడానికి దారి తీయగల సమస్యలను పరిష్కరించడానికి సమష్టి కృషి చేయాలన్న లక్ష్యంతో అలీన రాజ్యాలు ఇక్కడ సమావేశమైనవని ఎన్‌క్రుమా అన్నారు.

ఈ మహాసభకు హాజరైన అన్ని దేశాలను అలీన రాజ్యాలని పిలవడం ఇంకా సముచితమనిపించుకోదన్నారు.

శ్రీ ఎన్‌క్రుమా తన ప్రసంగంలో ఇంకా ఇలా వివరించారు :

"నిరాయుధీకరణ, ప్రచ్ఛన్న యుద్ధం, వలసతత్వ వ్యతిరేక పోరాటం, విదేశ సైనిక స్థావరాల తొలగింపు, సరిహద్దులు, వివిధ ప్రాంతాల విషయంలో గల వివాదాలు- ఇటువంటి ప్రపంచ సమస్యలకు సంతృప్తికరమైన, శాశ్వతమైన పరిష్కార మార్గాలను కనుగొనే నిమిత్తం మనమందరం ఇక్కడ సమావేశమైనాము.

"తమ తమ దేశాల ప్రజలు అనేక సమస్యలతో సతమత మవుతున్నారని, ఈ మహాసభకు వచ్చిన ప్రతినిధులు ప్రపంచ ప్రజలకు చాటి చెప్పాలి. వలసదేశాలు, ఐదుగుదేశాల ప్రజలకు శాంతి చేకూర్చరాదికి తీసికొనదగు చర్యలను ఈ మహాసభ నిపార్సు చేయాలి. యుద్ధాన్ని ప్రేరేపిస్తున్న దేశాలతో స్నేహం చేయడం పొసగదన్న విషయాన్ని అదే లోకానికి తెలియజేయాలి.

"మొత్తంమీద అణ్వస్త్రయుద్ధం ప్రమాదం మూడేళ్ళనాటికంటే ఈ నాడు కొంతవరకు సడలింది. ఆయుధ శక్తి అగ్రరాజ్యకూటాల మధ్య దాదాపు సమంగా వుండడమే దీనికి కారణం.

ఉద్రిక్త పరిస్థితికి కారణాలు

1. "రెండవ ప్రపంచ యుద్ధానంతరం తలయెత్తిన సమస్యలు, ముఖ్యంగా జర్మనీ సమస్య, బెర్లిన్ విభజన వీనిలో వున్నవి.

ఈ జర్మనీ సమస్య ఎంత కాలం ఇలా వుంటుంది?

"తూర్పు, పశ్చిమ జర్మనీలు విలీనం కావడాన్ని గురించి ప్రకటనలు చేస్తున్నాయి.

"శాంతియుత పరిష్కారాన్ని సాధించే సమయం అసన్నమైనది. ఈ సమస్యను పరిష్కరించడానికి మహాసభను జరపాలి. అలీన రాజ్యాలు మధ్యవర్తిగా వుండవచ్చు.

2. "ఇతరుల జోక్యం లేకుండా, ఇప్పటికంటే మెరుగైన పరిస్థితిలో జీవించాలని ఐదుగు దేశాలు ప్రయత్నిస్తున్నందువల్ల ఉద్రిక్త పరిస్థితి తలయెత్తుతున్నది.

"3. సిద్ధాంత విభేదాల కారణంగా కూడా ఉద్రిక్త పరిస్థితి సంభవించింది. సామ్రాజ్యవాదంతోను నయా వలస విధానంతోను మనకు సహజీవనం పొసగదు. అదే విధంగా సంపన్నతకు, పేదరికానికి మధ్య, ఐదుగు దేశాలకు ఈ దేశాల పురోగతి అడ్డుకుంటున్న దేశాలకు మధ్య సహజీవనం పొసగదు.

"కాంగో సమస్య ఇంకా పరిష్కృతం కాలేదు. అక్కడ కిరాయి మనుషులవల్ల, విదేశ జోక్యంవల్ల అంతఃకలహాలు చెలరేగుతున్నవి. ఈ "వ్యాధి" కారణగా మొత్తం ఆఫ్రికా ఖండానికే ప్రమాదం రానురాను హెచ్చుతున్నది. అందు చేత ఆఫ్రికా ఖండం సమస్యలను ఆఫ్రికన్లే పరిష్కరించుకొనడానికి కృషి చేయాలి. ఇందు నిమిత్తం ఆఫ్రికన్ దేశాల సమైక్య సాధన సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరం."

ఆఫ్రికా విభజనకు సామ్రాజ్యవాదుల యత్నం

కాంగో బ్రజవిల్ ప్రెసిడెంట్ శ్రీ అల్బాం జోయెండాడిబట్ మాట్లాడుతూ, ఆఫ్రికా ఖండాన్ని, కాసంబ్లాంకా కూటం, బ్రెజవిల్ కూటం, క్రింద రెండుగా విభజించాలని సామ్రాజ్య వాదులు ప్రయత్నిస్తున్నారని నిందించారు.

ఈ రెండు కూటాలను రెండు అగ్రరాజ్య శిబిరాలలో చేరాలని సామ్రాజ్య వాదులు కోరుతున్నారని ఆయన అన్నారు. అందుచేత ఇటువంటి విభజన జరుగకుండా ఈ మహాసభ తగు చర్యలు తీసుకొనడం సముచితమని చెప్పారు.

ప్రపంచ సమస్యలను నిర్దిష్టలక్ష్యంతోను, సాహసంతోను, పరిష్కరించ డానికి కృషిచేస్తే తప్ప శాంతి పరిరక్షణ సాధ్యం కాదని శ్రీ డిబట్ ఉద్ఘాటించారు.

మన శత్రువులు (సామ్రాజ్యవాదులు) తమ నేరాలు సరి అయినవేనని చెప్పడానికి శాసన బద్ధమైన సూత్రీకరణలు వల్లిస్తున్నారని, ఇందుకు జాతి వివక్షణ, కాంగో సమస్య, క్యూబాలో జోక్యం-ఉదాహరణలని ఆయన పేర్కొన్నారు.

వలస ప్రజల స్వాతంత్ర్య సమరాన్ని కొనసాగించడానికే ఈ మహాసభ ఏర్పాటు చేయబడినట్టు తమ ప్రతినిధివర్గం భావిస్తున్నదని చాద్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ బరోమ్ చెప్పారు.

వలస, నయావలస విధానాలను ప్రతిఘటించడానికి అలీన రాజ్యాలను సమైక్యపరచాలని కోరారు. బాండుంగ్ మహాసభ రూపొందించిన పది సూత్రాలకు తమ దేశం కట్టుబడి వున్నదని తెలియజేశారు. ఈ బాండుంగ్ మహాసభ సూత్రాలను సరిగా వర్తింపజేయడం ద్వారా ప్రస్తుత సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.

బాండుంగ్ సభ సూత్రాలు అందరికీ ఆమోదయోగ్యమైనవని అనుభవం ద్వారా తెలుసుకున్నామని అయన చెప్పారు.

ఇండియా ప్రతిపాదనకు ఆమోదం

వివాదగ్రస్తంగా పరిణమించిన సైప్రస్ సమస్యపై ఇండియా ప్రతిపాదించిన రాజీ తీర్మానాన్ని శిఖరాగ్ర సభలోని రాజకీయ ఉపసంఘం నిన్నటి సమావేశంలో ఆమోదించింది.

సైప్రస్ సార్వభౌమత్వాన్ని, సమైక్యాన్ని, స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని, విదేశ జోక్యంగాని, ఇతరుల బలప్రయోగంగాని వుండరాదని ఇండియా తన తీర్మానంలో పేర్కొన్నది.

ప్రపంచంలో శాంతి, సదవగాహనల విషయంలో భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగం శ్రీ నెహ్రూ విధానాలను పునరుద్ఘాటించేదిగా వున్నదని ఇక్కడి లాటిన్ వర్గాల వారు పేర్కొన్నారు.

కయిరోలో షోంబే గృహ నిర్బంధం

కాంగో ప్రధాని షోంబే విడిదిచేసిన ఎల్ బరూబా భవనం చుట్టు పోలీసు కావలా ఏర్పాటు చేశారు.

అలీన రాజ్యాల శిఖరాగ్ర సభకు హాజరవ

(మిగతా 6 వ పేజీలో)

కైరోలో జరుగుతున్న అలీన రాజ్యాల శిఖరాగ్ర సభలో ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రితో ఇండోనీషియా ప్రెసిడెంట్ సుకర్ణో ముచ్చటిస్తున్న దృశ్యం

తూర్పు జర్మనీపై ఎవరైనా దాడిచేస్తే...

దానిని వెంటనే త్రిప్పి కొట్టగలమని ప్రధాని కృశ్చెవ్ హెచ్చరిక

బెర్లిన్, అక్టోబర్ 8—తూర్పు జర్మనీపై ఎవరైనా దాడిచేస్తే, ఆ దాడి తమపై జరిగినట్టే భావించి, దానిని త్రిప్పి కొట్టగలమని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చెవ్ తూర్పు జర్మనీ 15 వ వార్షికోత్సవం సందర్భంలో పంపిన సందేశంలో పేర్కొన్నారు.

ఈ సందేశంపై రష్యా అధ్యక్షుడు శ్రీ అనస్తాస్ మికొయాన్ కూడా సంతకం చేశారు.

తూర్పు జర్మనీ అధినేత శ్రీ వాల్టర్ ఉల్‌బ్రిట్‌కు ప్రధాని శ్రీ విల్లిస్టోఫ్‌కు ఈ సందేశాన్ని పంపారు.

కొత్తగా తుదుర్చుకున్న స్నేహ, సహకార ఒప్పందం ద్వారా రష్యా, తూర్పు జర్మనీల మధ్య గల సంబంధాలు మరింత పెంపొందినవని ఈ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ పి. వి. జి. రాజు

12 వ తేదీన హైదరాబాద్ రాగలరని వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 8—రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ నెల 12 వ తేదీన హైదరాబాద్ రాగలరని భావించబడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ రాజు ఆరోగ్యం ఇప్పుడు చాలా బాగా వున్నదని, ఆయన ఇప్పుడు మనుషులను గుర్తించి, వారితో మాట్లాడ గలుగుకున్నారని తెలిపారు.

ఆయన ఇక్కడకు రావాలని ఆతురత చెందుతున్నారని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ పి. వి. జి. రాజు కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చండీఘర్ ఆసుపత్రిలో గత మే నెల నుంచి చికిత్సపొందిన విషయం పాఠకులకు విదితమే.

మద్రాసు ఆరోగ్య మంత్రిణి శ్రీమతి జ్యోతి వెంకటాచలం అక్టోబర్ అయిదవ తేదీన మాట్లాడుతూ, త్వరలో ప్రారంభించదలచిన భారతీయ వైద్య కళాశాలలో శుద్ధ ఆయుర్వేదం, శుద్ధ యూనానీలలో కోర్సులను ఏర్పాటు చేయగలమని చెప్పినట్టు తంజావూరు వార్త.

లోకంతీరు

"ఓ మూల వరదలతో వూళ్ళు మునిగిపోతున్నాయి కాని, ఈ కొళాయిలోంచి మాత్రం ఒక నీటిబొట్టుకూడా రాదు."

ఇండియాకు అగ్రరాజ్యాల ఆయుధ సహాయం

నిలిపివేయకపోతే తాము ఇతర వర్గాల తోడ్పాటు కోరనున్నట్టు భుట్టో ప్రకటన

కరాచీ, అక్టోబర్ 8—

అగ్రరాజ్యాలు ఇండియాకు ఆయుధ సహాయం అందజేయడాన్ని విరమించకపోతే "ఇతర వర్గాల" ద్వారా అందుకు తాము పరిష్కార మార్గానికి యత్నించగలమని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో నిన్న పేర్కొన్నారు.

హైదరాబాద్ (సిందు)లోని అధికార ముస్లింలీగ్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఇండియాకు జరుగుతున్న ఆయుధ సహాయం పాకిస్తాన్‌కు తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నదని, ఈ విషయంలో అగ్రరాజ్యాల వైఖరి తమపట్ల అమిత్ర భావంతో కూడి వున్నదని అన్నారు.

ఆయన అమెరికా, రష్యాలు రెండింటిని ఉద్దేశించి పై విధంగా అని వుండ వచ్చునని భావించ బడుతున్నది.

ఈ అగ్ర రాజ్యాలు తమ వైఖరిని మార్చుకొనకపోతే పాకిస్తాన్ తప్పని సరిగా ఇతర వర్గాలనుంచి పరిష్కార మార్గాన్ని కోరవలసి వస్తుందని భుట్టో తెలిపారు.

ఇతర వర్గాలు అని భుట్టో పేర్కొనడంలో అర్థం కమ్యూనిస్టు చైనా కావచ్చునని దౌత్య వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

చైనానుంచి రాగల ప్రమాదాన్ని తట్టుకొనడానికే తాను ఆయుధ సహాయాన్ని స్వీకరిస్తున్నట్టు ఇండియా పదే పదే చెబుతున్నా ఇటీవల పాకిస్తాన్‌లోని అధికార పార్టీ నాయకులు తరచుగా తమకు ఇండియానుంచి ముప్పు రాగలదని ప్రకటించడాన్నిబట్టి రానున్న ఎన్నికల దృష్ట్యా వారు ఈ ప్రచారాన్ని సాగిస్తునారన్న భావం పరిశీలకులకు కలుగుతున్నది.

భుట్టో తన ప్రసంగంలో పాకిస్తాన్ నేడు క్లిష్టస్థితిని ఎదుర్కొంటున్నదని అమిత్ర భావంతో వ్యవహరించే దేశాలవల్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

పాకిస్తాన్‌లో సైనిక పాలన ఏర్పడడానికి పూర్వం అధికారంలోవున్న ప్రభుత్వాలు చాలా అక్రమాలు చేసినట్టు భుట్టో పేర్కొంటూ సూయజ్ కాల్వ తగాదా సందర్భంలో ఈ ఈజిప్టును బలవరచక పోవడం వాటిలో ఒకటన్నారు.

దేశాన్ని "రక్షించిన" ఆయూబ్ ఖాన్‌ను గౌరవించి ఆయనను తిరిగి ప్రెసిడెంట్‌గా ఎన్నుకొనకపోతే అది అత్యంత విచారకరమైన విషయం కాగలదని భుట్టో అన్నారు.

"భక్షీ అరెస్టుపై సంజాయిషీ చెప్పాలి"

కాశ్మీర్ ప్రభుత్వానికి అసెంబ్లీ సభ్యుల సూచన

శ్రీనగర్, అక్టోబర్ 8— జమ్ము, కాశ్మీర్ శాసనసభ నిన్న ప్రత్యేక సమావేశం ప్రారంభించినపుడు, బక్షీ ఘులాం మహమ్మద్, ఇతర సభ్యులను అరెస్టు చేసినందుకు ప్రభుత్వం సంజాయిషీ చెప్పాలని అధికార పక్షంలోని ప్రత్యర్థి వర్గం సభ్యులు పెక్కురుగురు కోరారు.

ఇటువంటి ముఖ్యమైన మార్పులు సంభవించినపుడు ప్రభుత్వం సభవారికి తెలియపరచడం జరగలేదని జనసంఘసభ్యుడు శ్రీ రిషికుమార్ కేశవ్ ఆరోపించారు.

అసెంబ్లీ సమావేశం "ప్రోరోగ్" చేసినందుకు ఆయన నిరసన తెలుపుతూ, దీనికి ప్రభుత్వం సంజాయిషీ తెలపాలని కూడా కోరారు.

ప్రభుత్వం చర్యను విమర్శించిన అధికార పక్షంలోని ప్రత్యర్థి వర్గ సభ్యులలో శ్రీ రేనక్ రావల్పిండిలో అయూబ్‌ఖాన్ అధ్యక్షత కింద సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది.

దక్షిణాఫ్రికాకు ఎగుమతుల నిషేధం

పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయం

కరాచీ, అక్టోబర్ 8— దక్షిణాఫ్రికాకు అన్ని సరకుల ఎగుమతులపైన నిషేధం విధించినట్టు పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

పాకిస్తాన్ మంత్రి వర్గం నిన్న సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది.

వచ్చే పంటకాలంలో బియ్యం ధరల నిర్ణయం

దక్షిణాదిరాష్ట్రాల ఆహారశాఖ కార్యదర్శులతో కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8—

వచ్చే పంట కాలంలో దక్షిణ మండలంలో బియ్యానికి టోకు, చిల్లర గరిష్ఠ ధరల నిర్ణయాన్ని గురించి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాల ఆహారశాఖ కార్యదర్శులతో చర్చలు జరిపారు.

సెప్టెంబర్ 26 వ తేదీన ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల ఆహార మంత్రులతోను ముఖ్యమంత్రులతోను మద్రాసులో జరిగిన చర్చలను పురస్కరించుకుని మరింత వివరంగా ఈ సమస్యను పరిశీలించడానికై నిన్నటి సమావేశం జరిగింది.

కేంద్ర ఆహార శాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. డయాస్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

"సుస్థిర శాంతి స్థాపనకు అవిరళ కృషి నా లక్ష్యం"

అమెరికా అధ్యక్షపదవికి ఎన్నికైతే కెనెడీ విధానాలు కొనసాగిస్తానని జాన్సన్ హామీ

వాషింగ్టన్, అక్టోబర్ 8—

వచ్చే నవంబర్‌లో జరిగే సాధారణ ఎన్నికలలో తాను విజయాన్ని సాధించి, అధ్యక్ష పదవిని చేపట్టిన పక్షంలో సుస్థిరశాంతి కోసం ఓర్మితో కృషి కొనసాగించగలనని ప్రెసిడెంట్ జాన్సన్ అమెరికన్ ప్రజలకు హామీ ఇచ్చారు.

అమెరికాలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా కొనసాగుతున్నది. ప్రెసిడెంట్ జాన్సన్ ఎన్నికల ప్రచారం సందర్భంలో దేశ వ్యాప్తంగా టెలివిజన్‌లో ప్రసంగించడం ఇదే ప్రథమం.

జాన్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇంకా ఇలా వివరించారు:

"కమ్యూనిస్టు దేశాలతో శాంతియుత సహజీవనం నెరపడానికి కృషిచేస్తాను. అమెరికాలో అధికోత్పత్తి సాధనకు తగు చర్యలు తీసుకుంటాను.

"నాకు ప్రత్యర్థిగా పోటీచేస్తున్న బారీగోల్డ్‌వాటర్ భావాలు అమెరికా ప్రజలు ఆమోదాన్ని తెలిపినట్టయితే, ఆ చర్య ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా పరిణమించడమే గాక, మన ఉజ్జ్వల భవిష్యత్తుకోసం నిర్మించుకుంటున్న ఆశా సౌధం పునాదులు సయితం కూలిపోగలవు.

"గత 30 సంవత్సరాలుగా ఈ దేశంలోని రెండు పార్టీలకు చెందిన (డెమోక్రాట్స్ - రిపబ్లికన్) దూరదృష్టిగల నాయకులు రూపొందించిన విధానాలను అనుసరిస్తూ పురోగమించడం లేదా ఈ విధానాలకు పూర్తి విరుద్ధమైన పంథాను - అంటే నా ఉద్దేశంలో తీవ్ర ప్రమాదకరమైన పంథాను చేపట్టడం, ఈ రెండు మార్గాలలోను ఏదో ఒక దానిని అమెరికన్ ప్రజలు నిర్ణయించుకొనవలసి వున్నది.

"ప్రపంచంలో కమ్యూనిస్టు దూకుడుతనాన్ని ప్రతిఘటించడంలో చూపిన చిత్తస్థైర్యానికి, అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడంలో ప్రదర్శించిన ఓర్మికి మాజీ అధ్యక్షులైన ట్రూమన్ బసెన్‌హోవర్, కెనెడీలకు కృతజ్ఞత తెలియజేయాలి."

సహకారపద్ధతిపై రైసుమిల్లుల స్థాపన

రాష్ట్రాలకు ఋణాలిచ్చే ప్రతిపాదన కేంద్రం పరిశీలనలో వున్నట్టు వార్త

న్యూఢిల్లీ, అక్టోబర్ 8—

దేశంలో సహకార పద్ధతిని రైస్ మిల్లుల స్థాపనకు నూటికి నూరుపాళ్ళు సహాయం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నట్టు తెలుస్తున్నది.

జాతీయ సహకారాభివృద్ధి సంస్థ రేపు ఇక్కడ సమావేశమైనప్పుడు ఈ అంశంపై తుది నిర్ణయం జరగగలదని భావిస్తున్నారు.

ఈ ప్రతిపాదనలో ఇలా రైస్ మిల్లుల స్థాపనకు అవసరమైన సొమ్మును జాతీయ సహకారాభివృద్ధి సంస్థ తన నిధులనుంచి సమకూర్చాలని దానివల్ల సహకార రైస్ మిల్లుల విస్తరణ కార్యక్రమాన్ని అమలు జరపవచ్చునని వున్నది.

ఈ సహాయాన్ని పై సంస్థ రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాల రూపంలో అందజేస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ధనాన్ని వాటా ధనంగా వినియోగించి సహకార రైస్ మిల్లుల ఏర్పాటుకు వ్యయపరచగలవు.

వాటికన్‌సిటీ, అక్టోబర్ 8 —జెస్యూట్ మతాధిపతి ఫాదర్ జాన్ బాప్టిస్ట్ జాన్సన్ తన 74 వ ఏట నిన్న కాలధర్మం చెందారు.

ఫాదర్ జాన్సన్ కొంది నిమిషాలకు ప్రాణాలను విడుస్తారనగా బోప్‌పాల్ అయనను చూసివచ్చారు.

వాతావరణం

మద్రాసు, అక్టోబర్ 8 — రాగల 48 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలన్నింటిలోను భారీవర్షాలు పడేసూచనలున్నవి.

1964 అక్టోబర్ 9 శుక్రవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ చవితి
చవితి : రా॥ 1_36
విశాఖ : పు॥ 9_59
వర్జ్యం : పు॥ 2_26 నుంచి 4_12 వరకు

1964 అక్టోబర్ 10 శనివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ పంచమి
పంచమి : తె॥ 3_55
అనూరాధ : పు॥ 12_33
వర్జ్యం : రా॥ 6_51 నుంచి 8_39 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

వరదల నివారణ

ఎవరి అంచనాలు సరియైనవో తెలియదుగాని, ఇటీవలి వరదలవల్ల పంటలకు సంభవించిన నష్టాన్ని ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిగా అంచనా వేస్తున్నారు. 24 కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగిందని డాక్టర్ కె. ఎల్. రావుగారు అంచనా వేయగా, 20 కోట్ల నష్టం జరిగి వుండవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగా రవిప్రాయ పడుతున్నారు.

పీ రిద్దరిని మించి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డిగారు పంటలకు సంభవించిన నష్టం 30 కోట్లు కాక, రోడ్లు, వంతెనలు, ఇళ్ళు మొదలైన వాటికి వాటిల్లినది మరొక 30 కోట్లు వుండవచ్చునని అంటున్నారు. వీటిలో ఏ అంచనా యథార్థానికి దగ్గరిదైనప్పటికి, మొత్తంపై విపరీతమైన నష్టం—ఇటీవలి కాలంలో కనివిని ఎరుగనంతగా—జరిగిందనడంలో సందేహ మక్కరలేదు.

అయితే, కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారికి ఆంధ్రప్రదేశ్‌లో వరదలు అంతగా కంటికి ఆనినట్టు లేదు. వారు స్వయంగా విమానంలో పర్యటించి వరదల బీభత్సాన్ని చూసి వళ్ళినమాట నిజమే. కాని, ఆ కొద్ది సేపటిలో,— బహుశా మూడు నాలుగు గంటల వ్యవధిలో— విమానంనుంచి ఆయన చూడగలిగింది పెద్దగా వుండదు. అయినప్పటికి, ఆంధ్రప్రదేశ్‌లో పంటలకు అంతగా నష్టం లేదనే అభిప్రాయానికి ఆయన ఎలా రాగలిగారో ఆశ్చర్యమే. ఈ అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చింది మొన్న ఆరవ తేదీన మద్రాసులో. అంతకు ముందు రోజున ఆయన తిరువేంద్రంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నూటికి ఏభై వంతులకు మించి నష్టం వుండదనీ అన్నారు. దీన్నిబట్టి నూటికి ఏభై వంతుల పంట మురిగిపోవడం పెద్ద నష్టం కాదని ఆయన అభిప్రాయ పడుతున్నారనే అర్థం చేసుకొనాలి.

ఏమైనా, జరిగిన నష్టం ఎంతో ఖచ్చితంగా వేయడం సాధ్యం కానప్పుడు తక్కువ అంచనా వేయడంకంటె ఎక్కువ వేయడమే మంచిది. ఇప్పటి వరకు చిన్న చిన్న వాగులవల్ల, వంకలవల్ల సంభవించే నష్టాన్ని తక్కువ అంచనావేసి, నిర్లక్ష్యం చేయడం జరిగింది. వాటి వరదలను నివారించే పథకాలకు కాగల ఖర్చుకంటె ఎన్నో రెట్లు నష్టం ఏటేటా కలుగుతున్నది. ఇకనైనా శాశ్వతంగా వాటి బెడదను నివారించడానికి సమగ్ర పథకాలను చేపట్టడం అవసరం.

కనుకనే, ఈ సమస్యను పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరడం ఎంతైనా సమంజసంగా వుందని మేము అభిప్రాయ పడుతున్నాము. కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో బుడమేరు, తమ్మిలేరు, ఉప్పుటేరు, కొల్లేరు మొదలైనవాటి వరదల సమస్య ఒక నాటిది, ఒక ఏటిది కాదు. ఏటేటా సంభవిస్తున్నదే. కనుక దాన్ని శాశ్వతంగా పరిష్కరించే ప్రయత్నాలే ఇకపై జరుగవలసినవి.

నెదర్లెండ్సునుంచి దచ్చి ఇంజనీర్లను పిలిపించి వారి సహాయాన్ని తీసుకొనాలని ఆలోచిస్తున్నట్టుకూడా ముఖ్యమంత్రి తెలియజేశారు. ఇది కూడా ఎంతో సమంజసమైన ఆలోచనే. సముద్రపు మట్టాని కంటె పల్లంలో వున్నందువల్ల నెదర్లెండ్సు ఒకప్పుడు ఘోర నష్టాలకు లోనయ్యేది. "డైక్" లనబడే కట్టడాలను నిర్మించడం ద్వారా దచ్చి ప్రజలు ఆ సమస్యను శాశ్వతంగా నివారించుకున్నారు. అదే పద్ధతిలో మన ప్రాంతంలో వరదలను నిరోధించడం ఎంతవరకు సాధ్యమో పరిశీలించదగిందే.

నాగార్జునసాగర్ వద్ద రోడ్డు వంతెనలో కొంత భాగం కొట్టుకుపోయిన సంఘటనను దర్యాప్తు చేయడానికి కూడా ఒక కమిటీని ప్రభుత్వం నియమించింది. ఇది గతజల సేతుబంధనంగా కొందరు ప్రముఖులే భావించడం శోచనీయం. 42 లక్షల ఖర్చుతో ఆరేళ్ళ క్రిందటనే కట్టిన వంతెన ఇంత త్వరలో ధ్వంసం కావడం సామాన్య సంఘటన కాదు. ఎన్నడూ రానంతగా కృష్ణా నదికి వరద రావడం వల్లనే ఇది జరిగి వుండవచ్చు. లేక ప్రాజెక్టుకు అంత సమీపంలో నిర్మించడం పొరపాటై వుండవచ్చు. లేక ఇంజనీరింగ్ లోపాలేవైనా జరిగి వుండవచ్చు. మొత్తంపై ఆ వంతెన పడిపోవడానికి కారణాలేవో తెలుసుకొనడం అవసరం. ఇది గతజల సేతుబంధనం కానేరదు. ఇకముందు ఇట్టి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా చేయడంకోసమైనా ఈ విచారణ జరిగితీరాలి.

కృశ్చెవ్ సమితి సందర్శన

వచ్చే ఏడాది సంభవమట

ఐక్యరాజ్య సమితి. అక్టోబర్ 8—వచ్చే సంవత్సరం రష్యా ప్రధాని కృశ్చెవ్ ఐక్యరాజ్య సమితిని సందర్శించవచ్చునని సమితి అధికార వర్గాలవారు నిన్న తెలిపారు.

ఇటీవల సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మాస్కో, పారిస్, వాషింగ్టన్‌లు వెళ్ళినప్పుడు సమితిని సందర్శించవలసిందిగా ఈ మూడు రాజ్యాల అధిపతులను కోరారని వారందుకు సూత్ర ప్రాయంగా అమోదించారని ఈ వర్గాలవారన్నారు.

అయితే తేదీల నిర్ణయం మాత్రం జరగలేదు.

సమితి జనరల్ అసెంబ్లీ ఈ ఏడాది నవంబరు 10 వ తేదీన సమావేశం కానున్నది.

తిరువేంద్రం, అక్టోబర్ 8 — తిరువేంద్రం సమీపంలోని తుంబా రాకెట్ స్థావరం నుంచి అక్టోబర్ 20,21,22 తేదీలలో వరుసగా మూడు రాకెట్లు ప్రయోగిస్తారు.

ఆకాశంలో 25 నుంచి 70 కిలోమీటర్ల ఎత్తైన ప్రదేశంలో వాతావరణ పరిశోధనలు జరిపే ఉద్దేశంతో ఈ మూడు రాకెట్లు ప్రయోగిస్తున్నారు.

ఈ నెల నవదవ తేదీ నుంచి బెంగుళూరు యూనివర్శిటీ సెనేట్ హాలులో జరుగనున్న ప్రదర్శనలో హిందీ, తమిళం, తెలుగు, కన్నడం, మళయాళం భాషలలోని సుమారు రెండు వేల గ్రంథాలను ప్రదర్శించనున్నారు.

సరిహద్దు వివాదంపై ఇండియా వైఖరి

ప్రెసిడెంట్ నాసర్‌కు శ్రీ శాస్త్రి వివరించినట్టు వార్త

కయిరో, అక్టోబర్ 8 — యిన్డో-ఇండియన్ సరిహద్దు వివాదం, పాకిస్తాన్‌తో సంబంధాల విషయంలో ఇండియా వైఖరిని గురించి ప్రెసిడెంట్ నాసర్‌కు ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి స్పష్టంగా వివరించినట్టు అభిజ్ఞ వర్గాలవారు తెలియజేశారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా అంగీకరించేటట్టు చేయడానికి తాను కొత్తగా చేస్తున్న కృషిని గురించి ప్రెసిడెంట్ నాసర్ శ్రీ శాస్త్రికి చెప్పినట్టు తెలుస్తున్నది.

భారత-చైనా వివాదం శాంతియుత పరిష్కారానికి ప్రెసిడెంట్ నాసర్ కృషిచేస్తున్నందుకు శ్రీ శాస్త్రి హర్షం వెలిబుచ్చుతూ చైనా అమిత్ర వైఖరిని అవలంబించినంత కాలం ఈ కొత్త ప్రతిపాదనలవల్ల కూడా ప్రయోజనం వుండబోదని ప్రెసిడెంట్ నాసర్‌కు చెప్పినట్టు తెలుస్తున్నది.

దాదాపు రెండు సంవత్సరాల క్రితం కొలంబో రాజ్యాలు రూపొందించిన ప్రతిపాదనలను చైనా తిరస్కరించడంపట్ల ప్రెసిడెంట్ నాసర్ తన అసంతృప్తిని వెలిబుచ్చినట్టు తెలియవచ్చింది.

ఇండియా, పాకిస్తాన్ సంబంధాలకు సంబంధించినంతవరకు విదేశ జోక్యం లేని పక్షంలో ఈ రెండు దేశాలు తమ విభేదాలను పరిష్కరించుకొనగలవని శ్రీ శాస్త్రి పునరుద్ఘాటించినట్టు తెలియవచ్చింది. శ్రీ శాస్త్రి స్వదేశం తిరిగి వెడుతూ వచ్చే సోమవారం కరాచీలో ప్రెసిడెంట్ అయూబ్‌తో సమావేశం జరపడంవల్ల ప్రెసిడెంట్ నాసర్ సంతృప్తి వెలిబుచ్చారు.

ఇది ఇలావుండగా అలీన రాజ్యాల మహాసభకు హాజరవుతున్న రాజ్యాధినేతలను కలసుకొని శ్రీ శాస్త్రి పెక్కు సమస్యలపై ఇండియా వైఖరిని గురించి వివరిస్తున్నారు.

ఇండో-పాకిస్తాన్ విభేదాలు

శాంతియుతంగా పరిష్కారం కావాలని కృశ్చెవ్ సూచన

మాస్కో, అక్టోబర్ 8—ఇండియా, పాకిస్తాన్‌లు తమ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనాలని సోవియట్ ఇటీవలి తనను కలుసుకొన్న పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ప్రతినిధి వర్గానికి ప్రధాని క్రశ్చెవ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ ఇండియాల మధ్య గల సాంస్కృతిక, సంప్రదాయక, చారిత్రాత్మక సంబంధాలను గురించి వ్రస్తావించి, ఈసంబంధాలను మరింత పటిష్టం చేసికొనవలసిన అవశ్యకత కలదని కృశ్చెవ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

సెంటో, సియాటో కూటాలలో పాకిస్తాన్ సభ్యత్వాన్ని గురించి వ్రస్తావించి కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు పశ్చిమ రాజ్యాల సైనిక కూటం నుంచి ఎట్టి ప్రయోజనాన్ని పొందజాలవని ప్రధాని కృశ్చెవ్ పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

గొప్ప పొరుగు దేశమైన ఇండియాతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకొనవలసిన అవశ్యకత కలదని సోవియెట్ ప్రధాని ఆ ప్రతినిధి వర్గంతో చెప్పారు.

ఈ ప్రతినిధి వర్గం చర్చలు జరిపిన సోవియెట్ నాయకులందరూ కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు. పాకిస్తాన్ ప్రతినిధివర్గం మొన్న స్వదేశం బయలుదేరి వెళ్ళింది.

అయూబ్ చైనా పర్యటన

వచ్చేమార్చితర్వాత సంభవమట

కరాచీ, అక్టోబర్ 8—తర్వలో సంభవించవున్న జనరల్ ఎన్నికల కార్యక్రమాల వత్తిడి దృష్ట్యా వచ్చే మార్చి తర్వాత తన చైనా, రష్యా పర్యటన కార్యక్రమాలు ఏర్పాటు చేసికోవాలని పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిశ్చయించినట్టు నిన్న ఇక్కడ అధికారయుతంగా ప్రకటించబడింది.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వివిధ దేశాలలో పర్యటించడం, అదేశాధ్యక్షులను ఇక్కడకు అహ్వానించే కార్యక్రమం ఇంకా పరిశీలించవలసి వున్నదని ప్రభుత్వ ప్రకటనలో తెలియజేయబడింది.

ఈ కారణంగానే పాకిస్తాన్‌లో జనరల్ ఎన్నికలు పూర్తిఅయిన తర్వాత తమ దేశం రావలసిందిగా జోర్డాన్ రాజుకు పాక్ ప్రెసిడెంట్ సూచించారని ఈ ప్రకటన తెలియజేసింది.

గురజాల తాలూకాలో ప్రభుత్వోద్యోగులకు అడ్వాన్సు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8—ఇటీవల వరదలకు గురిఅయిన గురజాల తాలూకాలోని నాన్ గెజిటెడ్ ప్రభుత్వోద్యోగులకు, స్థానిక సంస్థల ఉద్యోగులకు ఒకనెల మూలవేతనాన్ని ప్రభుత్వం అడ్వాన్సుగా మంజూరు చేసినట్టు నిన్న ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.



"మనకి మళ్ళీ ఏదో గొడవ తెచ్చిపెట్టేటట్టే వున్నారు!"

("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

కొంపా గోడూ కోల్పోయిన కొల్లేటి రైతు

వరదలకు సర్వం స్వాహాకాగా, కేవలం కట్టు గుడ్డలతో మిగిలిన ప్రజల దీనావస్థ

(కృష్ణా జిల్లాలో కొల్లేరు, బుడమేరు, ఉప్పుటేరు వరద ప్రాంతాలలో పర్యటించి, అక్కడ సంభవించిన విపరీత నష్టాలను, పరిస్థితులను "ఆంధ్రజ్యోతి" బందరు విలేకరి ఈ వ్యాసంలో వివరించారు.)

కృష్ణాజిల్లాలోని పంటలను సర్వనాశనం చేస్తూ కొల్లేరు, బుడమేరు, ఉప్పుటేరులు పొంగి ఉధృతంగా పొరలి ప్రవహించాయి.

కొల్లేరు 300 చదరపు మైళ్ళ విస్తీర్ణం పొంగినది. కృష్ణాజిల్లాలో దీని ప్రభావం నిలయకాండవం చేసింది. కైకలూరు తాలూకాలోని 70 వేల ఎకరాల మేరకు పంటను తన పొట్టన పెట్టుకొన్నది.

చింతపాడు, కొవ్వాడలంక, యాగలపల్లి, పులవర్రు, చోరంపూడి, మల్లంపూడి, కోడు పులవర్రు, కలిదిండి, మట్టగుంట, కొండంగి, పోతుమర్రు, కొండూరు, తాడినాడ, దొడ్డిపట్ల, నరసాయపాలెం, కాదర్లపాడు, అలపాడు, వల్లివాడ, భుజబలపట్నం, గోనిపాడు, ఆటపాక, దానగూడెం, కలపర్రు, ముచ్చుమిల్లి, అమరావతి, పెదలంక, లక్ష్మీపురం మొదలగు గ్రామాలు కొల్లేరు వరదకు మునిగిపోయాయి. పొలాల మీదుగా పడవలు వేసుకొని గ్రామవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

అధికారుల అంచనా ప్రకారం మూడు వేలకు పైగా ఇళ్లు కూలిపోయాయి. కొన్ని వరదలో కొట్టుకుపోయాయి. అయితే పశు నష్టం, ప్రాణ నష్టం సంభవించలేదు. సుమారు 50 వేలమంది గ్రామీణులు నిరాశ్రయులైనారు. 80 గ్రామాలకు సంబంధించిన 70 వేల ఎకరాల వంట సర్వనాశనమై పోయినదని ఆ ప్రాంతం రైతులు చెబుతున్నారు.

కొల్లేరు ముంపు ముంచుకు వస్తుందని ఎవరూ ఊహించ లేకపోయారు. వరదవచ్చే సూచనలు కనుపించగానే, ఎవరి పొలాలకు వారు మూడు అడుగుల ఎత్తున కట్టలు నిర్మించుకొన్నారు. కాని లాభం లేక పోయింది. కట్టలను కూడదోసుకొని నీరు పొలాలోనికి ప్రవేశించింది. అంతటితో ప్రజలు పొలాలను వదలిపెట్టి తమ ఇళ్ళకు కట్టలు నిర్మించుకొన్నారు. అనికూడా నీట మునిగాయి. ఇళ్ళలోనికి మూడు అడుగుల నీరు చొచ్చుకు వచ్చినది. వెంటనే వారందరు దోనెలమీద భార్య పిల్లలను మెరకగా నున్న రోడ్లమీదకు తరలించుకొని వెళ్లారు. ఈ విషాద సంఘటనకు వేలాది గురి అయ్యారు. మరికొందరు వారి గ్రామాలలో వున్న మెరక ప్రాంతంలోనే వుండిపోయారు.

వారందరికి కైకలూరు తహసిల్‌దారు కైకలూరు పంచాయతీ సమితి అధ్యక్షులు దోనెల మీద పెరుగు అన్నం, పులిహోర పొట్లాలు సప్లయి చేస్తున్నారు. సురక్షిత ప్రాంతాలకు చేరుకున్న వేలాది కుటుంబాలకు బియ్యం సప్లయి చేస్తున్నారు.

ఇళ్ళు, ఆస్తులు, పొలాలు వదులుకొని రోడ్ల మీద కాపుర ముంటున్న నిరాశ్రయులు అరోడ్డుకు ప్రమాదం రాకుండా రోడ్డు ప్రక్కన కట్టలు వేసుకుంటున్నారు. అయినా క్రమక్రమంగా రోడ్లన్నీ వరద నీటిలో మునిగిపోతున్నాయి.

వరద నీరు పెరగకపోయిన, గాలికి వరద నీరు ఉవ్వెత్తున అలలుగా ఒడ్డుకు విరుచుకొని పడడంవల్ల వరద వేగం హెచ్చుతున్నట్టు భావిస్తున్నారు. అలల వేగపునీరు రోడ్లమీదకు ప్రవహించడంవల్ల ఆ రోడ్డు మీద నివశించడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడినది. కొంతమంది తాలూకా ఆఫీసు, హైస్కూల్ తదితర భవనాలలో తలదాచుకున్నారు. వాటిలో కూడా నీరు ప్రవేశించినది. పోలీసులైన్ పూర్తిగా మునిగిపోయినది.

కైకలూరు తొమ్మిదవ వార్డు మునిగిపోయింది. సగం ఊరు వరద నీటిలో వున్నది.

కొల్లేరు వరద ఇలా ఉండగా—పుల్లవ, కొమ్మిలేరు, పెదకమ్మిలేరు, బాడవ, అన్నవ, లాలవ, పెదలంక, పెదకుమ్మిడి మొదలగు మురుగు కాలువలుకూడా భారీవర్షాన పొంగి పొలాల మీదకు ప్రవహిస్తున్నాయి.

తమ్మిలేరు, రామిలేరు, ఎర్రకాలువ మొదలగు మురుగు ఏరులు పొలాలపైపడిన ఫలితంగా వేలాది ఎకరాలు పూర్తిగా పాడై పోయినవి.

కైకలూరులో శ్రీ బొండా వెంకటేశ్వర్లు అనే వృద్ధుని "ఆంధ్రజ్యోతి" ప్రత్యేక విలేకరి కలుసుకొనగా ఆయన ఇలా అన్నాడు:

"అయిపోయింది బాబూ! సర్వం నాశనమైపోయింది. కొల్లేరు మా చేతులు కడిగింది. మాకు అది మిగిల్చింది ఏమీ లేకపోగా చెట్టుకొకరు - పుట్టకొకరుగా వేరుచేసింది. నెల రోజులదాకా నీరు తీయదు. మాకు గింజ కూడా పంట దక్కదు. పేద గొప్పా అనే భేదాలు లేకుండా అందరిని నిరాశ్రయులను చేసింది. స్త్రీలు, పిల్లలుచలికి వణికిపోతున్నారు. పురుషులు రోడ్లకు గండి పడకుండా కట్టలు వేస్తున్నారు." అని అన్నాడు.

"ఆంధ్రజ్యోతి" విలేకరి ఈ పరిస్థితి తరుణోపాయం ఏమిటని ప్రశ్నించగా ఆయన ఇలా చెప్పారు:

"ప్రతి సంవత్సరం కొల్లేరు వరద ఇంతో అంతో నష్టపరుస్తూనే వున్నది. కాని ఈలాటి ఉధృతం నా చిన్నతనంలో చూశాను. పంటల సంగతి ఎలావున్నా ప్రతి గ్రామానికి కరకట్టలు నిర్మిస్తే ప్రజలకు కొంత వరకు బాధలు తీరతాయి. అది రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్తు, ప్రజల సహకారంతో జరగవలసిన పని. పోతే ఈ కొల్లేరు వరదనుంచి శాశ్వత రక్షణ పొందడానికి కేంద్ర ప్రభుత్వం కల్పించుకోవాలి. డాక్టర్ కె. ఎల్. రావుగారు ఆంధ్ర ప్రాంతానికి అన్యాయం చేయడు. ఏదో కార్యక్రమం తలపెడతారనే ఆశ మా కున్నది" అని తన ఆశాభావాన్ని ఆ వృద్ధుడు వ్యక్తపరిచారు.

కైకలూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. నరసింహరాజు "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ వరద బాధితులకు సహాయ రక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, గుడ్లవల్లేరు రైస్ మిల్లర్ల అసోసియేషన్ 45, కైకలూరు రైస్ మిల్లర్ల అసోసియేషన్ 30 బియ్యపు బస్తాలు విరాళంగా యిచ్చారని, అవి నిరాశ్రయులకు పంచామని చెప్పారు. ఆయన చాలకృషి చేస్తున్నారు. కైకలూరు తహసీల్‌దారు ప్రతి గ్రామం వెళ్ళి సహాయ కార్యక్రమాలు స్వయంగా కల్పిస్తున్నారు.

ఉప్పుటేరు

ఉప్పుటేరు చాలఉధృతంగా ప్రవహిస్తున్నది కొల్లేరు, బుడగువాగుల నీరంతా ఈ ఉప్పుటేరులో పడడంవల్ల దాని శక్తి పెరిగింది.

1915 లో 9.7 అడుగులు వచ్చి గ్రామాలన్నిటిని సర్వనాశనం చేసినదట. 1959 లో 8.7 — 1962 లో 8.5 — 1963 లో 7.5 ఇప్పుడు 9.4 ఉన్నది. ఇంకా పెరిగే సూచనలు కానవస్తున్నవి.

బుడమేరు

గుడివాడ-ఏలూరు సిమెంటు రోడ్డు మీద అడుగొలను. పుట్టగుంటగ్రామాల ప్రాంతంలో మొలలోతు నీరు వేగంగా ప్రవహిస్తున్నది. బుడమేరు కరకట్టలు అక్కడక్కడా తెగిపోయి వుండవచ్చునని భావిస్తున్నారు.

పోలుకొండ, శంకరపాడు, నాగభూషణపురం, ఉనికిలి, రుద్రపాక, పెదలింగాల, ఒడ్డులమెరక, చాగర్లపాడు, మోపర్రు, పుట్టగుంట, అరిపిరాల, కుదరవల్లి, నందివాడ, తమిరిశ, ఓగిరాల మొదలగు అనేక గ్రామాలను బుడమేరు ముంచివేసినది.

అరగొలను నుంచి జనార్దనపురం వరకు రోడ్డుమీద నాలుగు అడుగుల నీరు ప్రవహించినది. రోడ్డు పూర్తిగా మునిగిపోయినది.

"ఆంధ్రజ్యోతి" విలేకరి పుట్టగుంటలో శ్రీ వంకాయలపాటి వెంకటప్పలు చార్యుల వారిని కలుసుకొనగా ఆయన ఇలా చెప్పారు:

"నాకు 70 సంవత్సరాలు. 1925 మే 25 తేదీన ఇలాటి వరద వచ్చింది. అయినా వెంటనే తగ్గిపోయింది. ఈ బుడమేరు వరద అందరిని బురదలో ముంచినది. పుట్టగుంట నుంచి కేసరిపల్లి వరకు కరకట్ట నిర్మిస్తే ఈ ప్రాంతం ప్రజలు బ్రతకడానికి అవకాశం వుంటుంది. భూమికోడు పుట్టగుంట దగ్గర నిర్మించి ఆటోమేటిక్ షెల్టర్లు పనిచేస్తే నీరు లాగేసేది. ఈ బీభత్సం, ప్రజల దీనగాథ, కుటుంబాల బాధ, ఈ ప్రాంతపు మా బాధలను ప్రభుత్వానికి అనేకసార్లు చెప్పుకోవడం జరిగింది. వరదలు వచ్చినప్పుడు వీవో ఇలా రావడం పోవడమేగాని సమస్యలు పరిష్కరింపబడడంలేదు" అన్నా రాయన.

బుడమేరు ప్రవాహంలో శవాలు కూడా కొట్టుకు వచ్చాయని ఆ ప్రాంతంలోనివారు కొందరు చెప్పారు.

ఈ బీభత్స, భయానక దృశ్యాలను చూచిన ప్రతివారు దీర్ఘంగా నిట్టూరుస్తూ దుఃఖించారు.

కలరా వ్యాప్తి

వరదప్రాంతపు గ్రామాలలో కలరా వ్యాధి ప్రబలింది. గన్నవరం తాలూకా కానుమోలులో ముగ్గురు ఒకేసారి ఈ వ్యాధి సోకి దనిపోయారు. వరదప్రాంతంలో ఈ వ్యాధిని నిరోధించడానికి జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ బి. వెంకటేశ్వరరావు తమ సిబ్బందిని అన్నిగ్రామాలలో వుంచి రక్షణ రక్షణ చర్యలు తీసుకొంటున్నారు. కొన్నిగ్రామాలలో ఈ వ్యాధిని పూర్తిగా అదుపులోనికి తెచ్చారు, ఆయన కొన్ని గ్రామాలను స్వయంగా పరిశీలిస్తున్నారు.

గుడివాడ - పోలుకొండ రోడ్డుకు అయిదు చోట్ల గండ్లు పడినవి. పోలుకొండ గ్రామంలో అయిదు వేల ఎకరాలు కోసే పనిలేదు. ఉనికిలి కూడా పూర్తిగా దెబ్బతిన్నది.

రుద్రపాకలోని ప్రజలు రాత్రింబగళ్ళు కష్టపడి వరద దెబ్బకు లోనుకాకుండా గట్టులు, కట్టలు నిర్మించుకొని గ్రామాన్ని రక్షించుకొన్నారు. కుజబలపట్నంలో కూడా గ్రామీణులు అలాగే కాపాడుకున్నారు.

కృష్ణా జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు వరద ప్రాంతంలోని అన్ని గ్రామాలకు వెళ్ళి స్వయంగా పరిశీలించారు. వరద బాధితులు తమ కష్టాలను స్వయంగా చెప్పుకొన్నారు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు వెంట కాసన మండలివక్తుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, సోషల్ వర్కర్ శ్రీ చాపరాల బ్రహ్మానందరావుగార్లువచ్చారు. జిల్లా ప్రజలకు సహాయ కార్యక్రమాలను ఏర్పరచడానికి ఏర్పాట్లు చేశారు.

యజమానులు తమ కోర్కెలను అమోదించలేదన్న కారణంగా తిరువల్లేరిలోని ఒక సహకార నూలు మిల్లులో పనిచేసే 600 మంది కార్మికులు అక్టోబర్ ఎనిమిదవ తేదీ నుంచి సమ్మె ప్రారంభించారు.

"ఆహార మండలాలను రద్దు చేయాలి"

పార్లమెంటు సభ్యుడు శ్రీ బజాజ్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8—ఆహార ధాన్యాల విషయంలో మండలాల వ్యవస్థను రద్దు చేయాలని పార్లమెంట్ సభ్యుడు శ్రీ కమల్‌నయన్‌బజాజ్ నిన్న ఇక్కడ చెప్పారు.

నిన్న సాయంత్రం ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ మండలాల వ్యవస్థను రద్దు చేయగలమని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇటీవల చేసిన ప్రకటన పట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. అయితే వచ్చే జనవరినుంచి ఈ వ్యవస్థను రద్దు చేయడం సమంజసం కాదని ఆయన చెప్పారు.

ప్రస్తుత ఆహార సంక్షోభానికిగల కారణాలను వివరిస్తూ తక్కువ వడ్డీకి ఋణాలను ఇచ్చినపక్షంలో ప్రస్తుత పరిస్థితి సడలగలదని అట్టి చర్య నిల్వలను వెలికి తీయడానికి కూడా తోడ్పడగలదని ఆయన అన్నారు.

వ్యాపారులవద్ద ఎక్కువ నిల్వలు లేవని శ్రీ కమల్ నయన్ బజాజ్ చెబుతూ రైతుల దగ్గరే పెద్ద యెత్తున నిల్వలు కలవని వాదించారు.

తమ మిగులు సొమ్మును భూసంస్కరణవల్ల భూమి రూపంలోగాని బంగారం కంట్రోల్ నిబంధనలవల్ల బంగారం రూపంలోగాని పెట్టుబడి పెట్టలేక పోవడమే దీనికి కారణమని ఆయన అన్నారు.

తాము ఉత్పత్తి చేసినదాన్ని అట్టిపెట్టుకొనే హక్కు రైతులకు కలదని, దాన్ని నిల్వలని చెప్పవలసిన అవసరం లేదని శ్రీ బజాజ్ ఉద్ఘాటించారు.

ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టడానికి సిద్ధాంత రీత్యా తాను అంగీకరించగలనని, అయితే శిక్షణ పొందిన సిబ్బంది కొరత, దుబారా కారణంగా ధరలు మరింత పెరగగలవని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో తన అభిప్రాయాలను తెలియజేసినట్టు శ్రీ బజాజ్ ఈ సమావేశంలో చెప్పారు.

జయంతి షిప్పింగ్ కార్పొరేషన్ వారి కొత్త నౌక

టోక్యో, అక్టోబర్ 8— జపాన్‌లోని మిట్సుబిషి నౌకా నిర్మాణ కేంద్రం వారికి జయంతి షిప్పింగ్ సంస్థ ఆర్డర్ ఇచ్చిన ఎనిమిది నౌకలలో చివరి నౌక "సముద్ర గుప్త జయంతి" జలప్రవేశానికి సిద్ధంగా వున్నది.

ఈ నౌకను వారం రోజులలో టోక్యోలో జయంతి షిప్పింగ్ కార్పొరేషన్ వారికి అందజేస్తారు.

ప్రస్తుతం టోక్యోలో వున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి (శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈ వారంలో ఈ నౌకా నిర్మాణ కేంద్రాన్ని సందర్శిస్తారు.

"సముద్ర గుప్త" నౌక బరువు 32 వేల టన్నులు.

శ్రీ కృష్ణమాచారి

జైసల్మర్, అక్టోబర్ 8— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ ఉదయం విమానంలో ఇక్కడకువచ్చి కారులో లాంగ్ వాలాకు వెళ్ళారు.

అక్కడ పెట్రోలుకోసం అన్వేషణ కొనసాగుతున్నది.

ఆయనతోపాటు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా కూడా వున్నారు.

విదేశాలలో పర్యటనల నిమిత్తం సింహళంలోని వ్యక్తులకు ఆయా దేశాల ప్రభుత్వాలు అందచేసే అహ్వానాల విషయంలో లోగడ విధించిన ఆంక్షలను సింహళ ప్రభుత్వం సడలించింది.

జనవాక్యం

విజయవాడ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్

"తంతి, తపాలా శాఖ మరింత సమర్థంగా పనిచేయాలి. టెలిగ్రాములలో మాటల తప్పులు విరివిగా వస్తున్నాయి. టెలిఫోన్‌లలో మాట్లాడుతుంటే మధ్యలో లైన్ పోవడం పరిపాటి అయింది."

ఈ విపర్యాసం చేస్తున్నది కాదు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వయంగా వెలిబుచ్చిన అభిప్రాయాలు. హైదరాబాదులో పి. అండ్ టి. సిబ్బంది కాంటీ ప్రారంభోత్సవ సందర్భంలో ఆయన పైవిధంగా అన్నారు.

విజయవాడలో టెలిఫోన్ (అ) సౌకర్యాల దురవస్థను స్వయంగా అనుభవిస్తున్న పౌరుడుగా ముఖ్యమంత్రి విమర్శను నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా ఈ పూరిలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి పనిచేస్తున్న పద్ధతి చాలా ఘోరంగా వుంది. ఊరిలో సగానికి పైగా టెలిఫోనులు ఎప్పుడూ "బిజీ అఫ్ అర్డర్"లో వుండాయని నా అంచనా. దీనివల్ల టెలిఫోను శాఖ ఉద్యోగులకు సుఖంగానే వుండవచ్చుగాని, టెలిఫోను వాడకం దారులకు మాత్రం ప్రాణాంతకంగా వుంది. కంప్లెయిన్ చేసిన మూడురోజులవరకు ఎక్స్‌ఛేంజిమనుష

విజయరాణి ఫిలిమ్స్‌వారి "ముగ్గురమ్మాయిలు—మూడుహత్యలు" చిత్రంలో ఎం. జి. రామచంద్రన్, సావిత్రి

చిత్ర జ్యోతి

చమత్కార సంభాషణలు, మంచి కథగల చిత్రం

దూజ్ - కా - చాంద్

కె. పి. కొట్టార్కర్ కథలలో ఒక ప్రత్యేక కథ వుంటుంది. ప్రారంభం ఎలా వున్నా ముగింపును మాత్రం అత్యద్భుతంగా తీసుకువస్తారు. అందువల్లనే ఆయన వ్రాసిన కథలు, వాటి ఆధారంగా తీసిన చలన చిత్రాలు ప్రజాభిమానాన్ని చూరగొనడమే కాకుండా ప్రభుత్వ బహుమతులను కూడా అందుకొంటున్నాయి.

"ఫిల్మాసియా వారి "దూజ్ కా చాంద్" చిత్రం కథ కూడా కొట్టార్కర్ వ్రాసిందే. చిత్రం ప్రథమార్థంలో కన్పించే ఏదో వెలితిని ద్వితీయార్థం మరుగుపరచి ప్రేక్షకుని సంతృప్తి పరుస్తుంది.

ద్వితీయార్థంలో కథలో ఊహించని మలుపులు వచ్చి చిత్రానికి ఎంతో నిండుదనం తీసికొనివచ్చింది. దీనికి తోడు నిఖన్‌టోస్ దర్శకత్వం, రాజేంద్రసింగ్ బేడీ చమత్కార సంభాషణలు, సాహిలీ బదయూనీపాటలు, రోషన్ సంగీతం, అశోక్ కుమార్, ఉల్హాస్, మురాద్ చంద్రశేఖర్‌ల వంటి ప్రముఖ నటుల నటన దూజ్ కా చాంద్‌కు వెలుగును తీసికొని వచ్చింది.

చిత్రంలో కథ యిది - దీపావళి తర్వాత రోజు (నెలపొడుపున) అక్క చెల్లెళ్ళు అన్నదమ్ముల నొసట తిలకాన్ని దిద్ది సంతోష సౌభాగ్యాలు కలగాలని దీవిస్తూ పారితోషికాలను అందుకొనడం కొన్ని ప్రాంతాలలో పరిపాటి.

గోపు. ఇన్‌స్పెక్టర్ మహేంద్రసింగ్ అన్నదమ్ములు. వారి చెల్లెలు లలిత నెల పొడుపు రోజున అవివాహితుడైన గోపికి సుఖప్రదమైన జీవితం లభించాలంటూ దీవిస్తుంది.

కాని గోపు ప్రేమించిన యువతి మరొకనిని వివాహ మాడడంతో పరిస్థితి తారుమారవుతుంది.

ఉన్నాడుడుగా మారిన గోపికి గౌరి అనే పల్లెటూరి అమ్మాయి తారసిల్లుతుంది. గౌరి పరిచయంతో గోపి తిరిగి మామూలు మనిషవుతాడు. వారిరువురి హృదయాలు ఏకమవుతాయి.

గోపి త్రాగుబోతనే కారణంతో లలిత వివాహం ఆగిపోతుంది. ఎక్కడా సంబంధాలు దొరకకపోవడంతో లలితను మునిసిపాలిటీ మిరాజ్‌దార్‌కు వివాహం నిశ్చయం చేస్తాడు మహేంద్రసింగ్.

కాని వివాహం జరిగినరోజురాత్రి మిరాజ్‌దార్ హత్యకు గురిఅవుతాడు. గోపిపై పడిన హత్యానేరం రుజువై మరణ శిక్ష పడుతుంది.

ఇన్‌స్పెక్టర్ మహేంద్రసింగ్ తన తమ్ముని ఎలాగయినా రక్షించాలని నిశ్చయించి హత్య జరిగిన రోజు రాత్రి మిరాజ్‌దార్ మేడపైకి వెళ్ళిన నబ్బన్ అనే వ్యక్తిని పట్టుకొంటాడు.

నబ్బన్‌ను తీసికొని జీపులో వస్తుండగా జీపు టైరుతో డీకొని ప్రమాదం జరుగుతుంది తాను కాపాడుకొని మిరాజ్‌దార్‌ను హత్య చేయలేదని చెప్పి నబ్బన్ ప్రాణాలను విడుస్తాడు. అయితే హత్య ఎవరు చేశారు? ఎందుకు చేశారు? పతాక సన్నివేశం ఈ విషయాన్ని వెల్లడిస్తుంది. చిత్రానికి జీవమంతా పతాక సన్నివేశంలోనే వున్నది.

గోపిగా భరత్‌భూషణ్, మహేంద్రసింగ్‌గా చంద్రశేఖర్, గౌరిగా సరోజాదేవి, లలితగా రత్న, మిరాజ్‌దార్‌గా మురాద్, గోపిమిత్రుడు ఆనంద్‌గా ఆశోక్‌కుమార్, సమర్థవంతంగా నటించారు.

ఆగా చక్కటి హాస్యాన్ని అందించాడు. ఇతర పాత్రలను ఉల్హాస్, ఇఫ్తికర్, నుల్చన, ఆత్రాప్రితిబాల, జీవన్‌కళ ప్రభృతులు ధరించారు.

రాజేంద్రసింగ్ బేడీ వ్రాసిన మాటలు ముఖ్యంగా కోర్టుసీనులోను, హాస్యసన్నివేశాలలోను చక్కగా వున్నాయి. పాటలను సాహిర్ వ్రాశారు. వాటికి రోషన్ బాణీలను కూర్చారు.

రెండుమూడు సోలో పాటలు ప్రజాదరణ పొందవచ్చును

చక్కటి ముగింపుతో కూడిన కథ గల ఈ చిత్రాన్ని దుర్గా ఫిలిమ్‌వారు ఆంధ్రలో విడుదల చేస్తున్నారు. దీనిని మొన్న విజయవాడ రాజకుమారిలో ప్రీ వ్యూ యిచ్చారు.

—వి.

త్వరలో విడుదల కానున్న ఫిల్మాసియావారి "దూజ్ కా చాంద్" చిత్రంలో బి. సరోజాదేవి, భరత్‌భూషణ్

తెలుగు చిత్రవార్తలు

పద్మశ్రీ వారి ఆఫీసులో సంగీత సాహిత్య కార్యక్రమాలు ప్రారంభమయినాయి. ఒకప్రక్క అరుద్ర, ఆత్రేయ పాటలు వ్రాస్తున్నారు. మరో ప్రక్క సంగీత దర్శకుడు వేణు స్వరకల్పనలు చేస్తున్నారు. ఇంకోవేపు దర్శకుడు వుల్లయ్యగారు, సంభాషణల రచయిత ముళ్ళపూడి వెంకటరమణ స్క్రిప్టును "షైన్‌లైట్" చేస్తున్నారు. ఈ చిత్రం పేరు "ప్రేమించి చూడు" ఇందులో ముఖ్యపాత్రను అక్కినేని నాగేశ్వరరావు ధరిస్తారని, నవంబర్ ఒకటవ తేదీనుంచి హైదరాబాద్ సారథి స్టూడియోలో షూటింగ్ కార్యక్రమం ఆరంభమవుతుందని తెలుస్తున్నది. తక్కిన తారాగణం నిర్ణయం త్వరలో జరుగుతుంది.

అంతస్తులు

జగపతివారు హైదరాబాద్‌లో నిర్మించబోతున్న వారి సాంఘికచిత్రానికి "అంతస్తులు" అని నామకరణం చేశారు. వి. మధుసూదనరావు దర్శకత్వం వహించే ఈ చిత్రంలో భానుమతి, నాగేశ్వరరావు నాయకీనాయకులు. జగ్గయ్య. గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి ఇతర ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు. ఆచార్య ఆత్రేయ సంభాషణలు, ఆయన, ఆరుద్ర, కొసరాజు పాటలు వ్రాస్తున్నారు. సంగీత దర్శకుడు కె.వి. మహదేవన్, కళాదర్శకత్వం జి. వి. సుబ్బారావు. ఛాయాగ్రహణం సి. నాగేశ్వరరావు నిర్వహిస్తారు. రాజేంద్రప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ మాసం 23 వ తేదీ నుంచి హైదరాబాద్ సారథిలో షూటింగ్‌లో పడబోతున్నది.

భక్త రామదాసు

వి. ఎన్. ఫిల్మ్స్ బృందం ఈ నెల 15 వ తేదీ నుంచి భద్రాచలంలో జరుగబోయే "అవుట్‌డోర్" షూటింగ్ కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నది. భద్రాచల దేవాలయంలోను, ఆ ప్రాంతాలలోను కొన్ని పాటలు, దృశ్యాలు చిత్రీకరిస్తారు. నాగయ్య, గుమ్మడి, ముప్పలనేని శివరావు ఆ "అవుట్‌డోర్"లో పాల్గొంటారు. ఈ అవుట్‌డోర్ షూటింగ్‌తో షూటింగ్ కార్యక్రమం చాలా మట్టుకు ముగిసి పోతుంది. ఈచిత్ర దర్శకనిర్మాత వి. నాగయ్య, డిస్ట్రిబ్యూటర్లు చక్రియారావు. ఈ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేయాలనుకుంటున్నట్టుగా తెలుస్తున్నది.

వీరాభిమన్యు

రాజలక్ష్మీవారు భారీయెత్తున నిర్మిస్తున్న "వీరాభిమన్యు" చిత్రానికి సంబంధించిన షూటింగు ప్రస్తుతం వాహినిలోని ఒకటో నెంబరు ఫ్లోర్‌లో జరుగుతున్నది. అది దుర్యోధన దర్బారు. "ఫుల్‌ఫ్లోర్"లో ఆ చిత్రపు సుదీర్ఘ వైభవంగా వుంది. భారీగా ఈ సెట్టుగా "కృష్ణరాయబారం" చిత్రీకరణ జరుగుతున్నది. శ్రీకృష్ణునిగా యన్. టి. రామారావు, దుర్యోధనునిగా రాజనాల, శకునిగా కె. వి. ఎస్. శర్మ, భీష్మ, ద్రోణులుగా పి. వి. సుబ్బారావు (జూనియర్), రాజి కొండలరావు, కర్ణ, దుశ్శాసనులుగా రమేష్, వి. సుబ్బారావు, సైంధవునిగా సత్యనారాయణ, లక్ష్మణ కుమారునిగా వి. నాగ రాజారావు. విదుర, అశ్వత్థామలుగా కాకరాల, రాళ్ళబండి కామేశ్వరరావు, మున్నగు వారు పాల్గొన్నారు. ఈ సెట్టుమీద తెలుగు చిత్రం షూటింగు పూర్తికాగానే "తమిళం" ప్రారంభమవుతుంది తమిళ చిత్రంలో జెమినీ గణేశ్ కృష్ణ పాత్రను ధరిస్తున్నారు. తక్కిన పాత్రలను కూడా తమిళనటులే దాలుస్తున్నారు. ఈ సందర్భంలో శ్రీకృష్ణుని విశ్వరూపదర్శనాన్ని మాయా ఛాయాగ్రహక నిపుణులు రవికాంత్ అద్భుతంగా చిత్రిస్తున్నారు. సముద్రాల రాఘవాచార్యులు రచన చేసిన ఈ చిత్రంలో ఆయన, దాశరథి, ఆరుద్ర, ఆత్రేయ, చిరంజీవి పాటలు వ్రాస్తున్నారు. "నేను దర్శకత్వం వహించిన ప్రథమ తెలుగు చిత్రం పౌలోజీకం (సతీతులసి) కాగా, తమిళంలోనూ ప్రథమ చిత్రం పౌరాణికమే అయింది." అన్నారు ఈ ద్విభాషా చిత్రదర్శకుడు వి. మధుసూధన రావు.

తారాగణంలో కాంతారావు, పద్మనాభం, రూపాదేవి, శోభన్‌బాబు, దండమూడి రాజాగోపాల్, నెల్లూరు కాంతారావు, వేమూరి రామయ్య, జి. వరలక్ష్మి, యన్. వరలక్ష్మి, మాలతి. గీతాంజలి, కాంచన మొదలైన వారు కూడా వున్నారు. కె. వి. మహదేవన్ సంగీత దర్శకత్వం. యన్. కృష్ణారావు కళాదర్శకత్వం, పసుమర్తి కృష్ణమూర్తి నృత్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్ర నిర్మాతలు సుందర్‌లాల్ నహాతా: దూంది, రాజశ్రీ వారి ద్వారా ఈ చిత్రం జనవరిలో విడుదల కావచ్చునని తెలుస్తున్నది.

15 వ తేదీన బభ్రువాహన విడుదల

యన్. ఎన్. ఏ. పి. వారి "బభ్రువాహన" చిత్రం ఈ నెల 15 వ తేదీన విడుదల కాబోతున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం "వాహినీ"లో "మిక్సింగ్" కార్యక్రమంలోవుంది. ఈమధ్యనే రీరికార్డింగ్ పూర్తయింది. సముద్రాల రాఘవాచార్య రచన చేసి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో యన్. టి. రామారావు, చలం, రాజసులోచన, ఎన్. వరలక్ష్మి మున్నగువారు ముఖ్యభూమికలు ధరించారు. కమల్‌ఘోష్ ఛాయాగ్రహణం నిర్వహించగా, పామర్తి సంగీత దర్శకత్వం వహించారు.

"దొరికితే దొంగలు"

యన్. టి. రామారావు, గుమ్మడి, రమణారెడ్డి, కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, రూపాదేవి, అల్లు రామలింగయ్య, జమున, సూర్యకాంతం, జయంతి, శారద మొదలైన వారు నటిస్తున్న చందమామ వారి "దొరికితే దొంగలు" చిత్రం పూర్తికావచ్చింది. డిసెంబరులో విడుదల కావచ్చును. పి. సుబ్రహ్మణ్యం దర్శకత్వం వహిస్తున్న ఈ రకం చిత్రం తెలుగులో కొత్త అనీ కొత్త విజ్ఞానం మీద అద్భుతకల్పన అనీ చిత్రం చూసినవాళ్లు చెబుతున్నారు. "చిక్కావే మామయ్యా" అనే పాట చిత్రీకరణ ఇటీవల జరిగింది. దాశరథి ఈ పాట వ్రాయగా. రాజేశ్వరరావు స్వరకల్పన చేయగా యస్. జానకి పాడగా. చిత్రంలో జమున పాడింది.

ఈ "అద్భుతకల్పన గాథ"ను కె. వి. అర్. ఆచార్య వ్రాశారు. పిఠాపురం శ్రీరామమూర్తి సంభాషణలూ దాశరథి, నారాయణరెడ్డి, ఆరుద్ర పాటలూ వ్రాస్తున్నారు. నృత్యాలు హీరాలాల్, కెమెరా రవికాంత్ నిర్వహిస్తున్నారు. నవయుగ వారు విడుదల చేసే ఈ చిత్ర నిర్మాత డి యల్. నారాయణ.

త్వరలో "మంచిమనిషి"

ఛాయాచిత్రవారి "మంచి మనిషి" త్వరలోనే ఆంధ్రదేశంలో కనిపిస్తాడు. "మంచి మనిషి" పాత్రధారి యన్. టి. రామారావు. గుమ్మడి, జగ్గయ్య, పద్మనాభం, మిక్కిలినేని, రాజాబాబు, బాలయ్య (గెస్టు) జమున, హేమలత, గీతాంజలి మున్నగువారు ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ కార్యక్రమం దాదాపు ముగిసిపోయింది. కొద్దిరోజుల పనిమాత్రం మిగిసివుంది. ప్రత్యగాత్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి పిఠాపురం శ్రీ శ్రీ ధారధి, నారాయణరెడ్డి, పాటలు వ్రాశారు. యస్. రాజేశ్వరరావు, టి. చలపతిరావు సంగీత రచన చేశారు. త్వరలో విడుదలయ్యే ఈ చిత్ర నిర్మాత: కె. సుబ్బరాజు.

"ఆంధ్రజ్యోతి" శుద్రాసు సినిమా విలేకర్లు

విశేషాలు

* బి. ఏ. ఎస్. వారు నిర్మించడానికి తలపెట్టిన "పక్కబాయి" చిత్ర నిర్మాణాన్ని కారణాంతరాలవల్ల నిలుపుకున్నట్టుగా తెలుస్తున్నది.

* సురేష్ ప్రొడక్షన్స్ వారి "శ్రీకృష్ణతులాభారం"లో యన్. వి. రంగారావు నారదుని పాత్ర ధరిస్తారుట!

* డి. వి. యన్. ప్రొడక్షన్స్‌వారు "చక్రధారి" (గోరాంతుంబర్ కథ) చిత్రాన్ని అదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో నిర్మించబోతారనీ, ఈలోగా ఒక సాంఘిక చిత్రాన్ని వేరొకరి దర్శకత్వంలో నిర్మిస్తారనీ వార్త

భారతి ఉద్యోగానికి దరఖాస్తుపెట్టింది. అన్న రఘుకు అది ఇష్టంలేదు. "నీ కిప్పుడేం తక్కువైందని? నువ్విలా ఉద్యోగాలకోసం వూర్లు తిరగడమూను, నీ జీవితం వృథాచేసుకోవడమూను" అని విసుక్కున్నాడు. "నేను ఈ ఉద్యోగం చేయబోతున్నది జీవన భృతికోసం కాదన్నయ్యా. నా జీవితాని కొక లక్ష్యమూ, అర్థమూ ఏర్పరచుకునేందుకు" అన్నది భారతి. తల్లి మాణిక్యాంబ కా సమాధానం నచ్చలేదు. "ఎవర మేది చెప్పినా నీ మంచికే నమ్మా" అని రఘునే సమర్థించింది. భారతేం జేస్తుంది?

భరణీ పిక్చర్స్ "వివాహబంధం"లోని ఈ సన్నివేశంలో భారతిగా భానుమతి, రఘుగా ప్రభాకరరెడ్డి, మాణిక్యాంబగా సూర్యకాంతం నటించారు.



అక్టోబర్ 23 వ తేదీన 'వివాహబంధం' విడుదల

భరణీ పిక్చర్స్ వారు నిర్మించిన "వివాహబంధం" ఈ నెల 23 వ తేదీన విడుదల కాబోతోంది. భానుమతి, రామారావులు ప్రధాన భూమికలు ధరించిన ఈ చిత్రంలో నాగయ్య, సూర్యకాంతం, హేమలత, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, వాసంతి, బాలయ్య మున్నగువారు నటించారు, నిర్మాత, దర్శకుడు: రామకృష్ణ.

భరణీ పిక్చర్స్ వారు లోగడ నిర్మించిన "బాటసారి" చిత్రంలో నాయకి నాయకుల హృదయాన్ని పిండుకుంటూ, జీవిత గమనాన్ని అనుసరిస్తూ, సాంఘిక బంధాలకు కృంగిపోతూ బరువుగా, బాధతో జీవిస్తారు.

కాని ఈ చిత్రంలో నాయకీ నాయకులిద్దరూ విద్యాధికులే. ఆ విద్యాధిక్యత వల్లనే భావి జీవితం గురించి కొన్ని విభిన్నాభిప్రాయాలు గల నాయకి, అంతకంటే మిన్నగా విభిన్న అభిప్రాయాలుగల నాయకుడు పరస్పరం ప్రేమించుకొని వివాహమాడారు. కాని, వారిద్దరి వ్యక్తిత్వాల సంఘర్షణే వైవాహిక జీవితంతో ఒరుదుడుతులకు మూల కారణమై వారిద్దరూ విడిపోవడానికి దారితీసింది.

బి. వి. ఆర్. పిక్చర్స్‌వారి సాంఘిక చిత్రం

మదరాసులో నూతనముగా స్థాపించబడ్డ "బి. వి. ఆర్. పిక్చర్స్" వారు ఒక సాంఘిక తెలుగు చిత్రం తీయడానికి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో నూతన నటీనటులకు అవకాశం ఇవ్వడానికి నిర్మాతలు నిశ్చయించారు. స్క్రిప్టు వర్కు సాగుతున్నది.

విజయవాడ కళార్జున థియేట్రికల్స్‌వారు ఇటీవల ప్రదర్శించిన చారిత్రాత్మక నాటిక "శ్రీ"లో ఒక సన్నివేశం

"డాక్టర్ చక్రవర్తి" శతదినోత్సవం

కుమారి కోడూరి కౌసల్యాదేవి రచించిన "చక్రభ్రమణం" నవలఆధారంగా అన్నపూర్ణా పిక్చర్స్ నిర్మించిన 'డాక్టర్ చక్రవర్తి' చిత్రం విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, హైదరాబాద్ కేంద్రాలలో 100 రోజులు ప్రదర్శించబడుతోంది. ఒక విధంగా చూస్తే 'డాక్టర్ చక్రవర్తి' శతదినోత్సవం బట్టి తెలుగు రచనలకు స్థాయి ఫిలిం పరిశ్రమ దృష్ట్యా పెంపొందింది. తెలుగు నవలలు ఆధారంగా చేసుకొని నిర్మిస్తే ఈ విధంగా శతదినోత్సవం జేసుకొని చలన చిత్ర పరిశ్రమకు పేరు తేగలవని ఉదాహరణ పూర్వకంగా "డాక్టర్ చక్రవర్తి" చిత్రం నిరూపించింది.

హిందీ చిత్రంలో తొలిసారిగా గ్లాస్‌వాటర్ బాలే

నుటోర్ ముఖర్జీవారి ఈస్టుమన్ కలర్ చిత్రం "ఏప్రిల్ ఫూల్"లో తొలిసారిగా గ్లాస్ వాటర్ బాలేను ప్రవేశపెట్టారు. తరుచు ఆంగ్ల చిత్రాలలో కనిపించే ఈ గ్లాస్‌వాటర్ బాలే చిత్రీకరణకై నిర్మాతలకు అదనంగా అయిదు లక్షల రూపాయలు ఖర్చుఅయింది. ఇందులో సైరాబానుతో పాటు, ఈతప్రావీణ్యంగల జర్మన్ వనితలుకూడా పాల్గొన్నారు. 15 నిమిషాలపాటు వెండితెరపై కనిపించే ఈ సన్నివేశంలో నటించడానికి సైరాబానుకు ఆరు నెలలు శిక్షణ ఇచ్చారు. ఈ చిత్రంలో సైరాబాను, విశ్వజిత్‌లు నాయికా నాయకులు. సంగీతం: శంకర్ జైకిషన్. ఆంధ్రలో ఈ చిత్రాన్ని రామకృష్ణా ఫిలిమ్స్ వారు అతి త్వరలో విడుదల చేయనున్నారు.

భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌చే ప్రారంభోత్సవం

భారత దేశం తాలూకు తృతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి జనవరి 8 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ ఉత్సవం ఆఖరి రోజు జనవరి 21 వ తేదీన భారత ఉపరాష్ట్రపతి పోటీలో గెలుపొందిన చలన చిత్రాలకు బహుమతులు ప్రదానం చేస్తారు.

ఢిల్లీ చిత్ర కమిషనర్ శ్రీ ధర్మవీర అధ్యక్షత క్రింద ఇటీవల జరిగిన ప్రాంతీయ సహాయ సంఘ ప్రథమ సమావేశంలో ఈ నిర్ణయాలు జరిగాయి. తృతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు సంబంధించి ఢిల్లీలో జరగవలసిన ఏర్పాట్ల విషయమై స్వాగతం ఏర్పాట్లు, చలన చిత్రాల ప్రదర్శన వంటి వివిధ విషయాలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకొనడం జరిగింది.

'దోస్తి' చిత్రంపై వినోదం పన్ను రద్దుకు సూచన

రాజశ్రీ పిక్చర్స్ వారి "దోస్తి" చిత్రాన్ని ఇటీవల సప్రూ హాల్‌లో పార్లమెంటు సభ్యులకు చూపించారు. ముఖ్య అతిథి శ్రీ హుకుమ్ సింగ్ చిత్రాన్ని, దాని ఆశయాలను ప్రశంసించారు.

చిత్రంపై వినోదపు పన్నును రద్దు చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ సూచించారు, ఈ చిత్ర నిర్మాత తారాచాంద్ భరత్యాజ.

నెల్లూరులో నాటక పోటీలు

శ్రీ లలిత కళా నిలయం ఆధ్వర్యాన

నెల్లూరు, అక్టోబర్ 8— నెల్లూరు శ్రీ లలిత కళా నిలయం అధ్వర్యాన విశ్వోదయ నాటక కళా పరిషత్ నాటక, నాటికల పోటీలు వచ్చే జనవరిలో, రాష్ట్ర స్థాయిలో జరుపుటకు తీర్మానించారు.

ఈ పరిషత్ పోటీల ఆహ్వాన సంఘాన్ని ఈ క్రింది వారితో నియమించారు. శ్రీయుతులు రేబాల లక్ష్మీ నరసారెడ్డి (అధ్యక్షులు), ఆర్. సుబ్బారెడ్డి, కృష్ణమూర్తి, డాక్టర్ పి. వి. రామచంద్రారెడ్డి, పైడా సుబ్బారామయ్య, చివుకుల సత్యం, సాంబమూర్తి, పి. లక్ష్మణగుప్త, వై. జె. సుబ్రహ్మణ్యం, శ్రీమతి పి. రాజ్యలక్ష్మి. శ్రీమతి రేబాల దమయంతి దేవి, శ్రీమతి పైడా సుశీలదేవి

ఈ నెల 15 వ తేదీన విజయదశమి సింహపురి యువజన నాట్యమండలి వార్షికోత్సవం సందర్భమున "సమ్రాట్ పృథ్వీరాజ్" నాటకాన్ని ప్రదర్శిస్తారు. ఇదే నాటకాన్ని 31 వ తేదీన శ్రీలకు మాత్రం ప్రత్యేకంగా మహిళాసంఘం వారు ఏర్పాటు చేస్తున్నారని కళానిలయం అధ్యక్షుడు శ్రీ ఎం. విశ్వనాథరెడ్డి తెలియజేశారు.

పరిషత్ పోటీల సందర్భంలో నెల్లూరు జిల్లా నాటక సంస్థలవారు పాల్గొనుటకు నవంబర్ నెలలో కళానిలయం జీవన్ థియేటర్‌లో స్క్రూటినీ జరుగుతుంది. వివరాలకు "శ్రీ ఎం. విశ్వనాథరెడ్డి (అధ్యక్షుడు) శ్రీ లలిత కళా నిలయం చిన్నబజారు, నెల్లూరు", చిరునామాకువ్రాసి తెలుసుకోవచ్చును.

మునిసిపల్ కౌన్సిల్‌కు విందు

ప్రస్తుతపు పురపాలక సంఘం గడువు గత 30 వ తేదీతో పూర్తి అయినది. ఈ సందర్భంలో శ్రీ పత్తి నరసింహులు శెట్టి 30 వ తేదీ రాత్రి తమ గృహంలో చైర్మన్ శ్రీ పి. లక్ష్మణగుప్తకు, ఇతర కౌన్సిలర్లకు గొప్ప విందు చేశారు. ఈ సమావేశమునకు మునిసిపల్ అధికారులు, మిత్రులు, పత్రికాప్రతినిధులు వచ్చారు.

అతిథులకు శ్రీయుతులు పత్తి నరసింహం, పత్తి రంగయ్యశెట్టి స్వాగత మిచ్చారు.

చార్లీ చాప్లిన్‌కు ఇండియా ఆహ్వానం

1965 జనవరిలో ఢిల్లీలో జరుగనున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి ప్రత్యేక అతిథిగా చార్లీ చాప్లిన్‌ను ఆహ్వానిస్తున్నారు.

చార్లీచాప్లిన్, ఇటలీకి చెందిన ఫెల్లిని, రష్యాకు చెందిన చుక్రియా, చెకోస్లొవాకియాకు చెందిన ప్రొఫెసర్ బ్రేసిల్, ఫ్రాన్స్‌కు చెందిన జార్జెస్ సడేన్, స్వీడన్‌కు చెందిన ఇగ్మార్ బెర్గమన్, జపాన్‌కుచెందిన క్రుసోలోలను అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో న్యాయ నిర్ణేతలుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

డాక్యుమెంటరీ చిత్రాలు

ఉన్నత ప్రమాణంలో నిర్మించాలని సంకల్పించినట్టు శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

స్వర్గీయ శ్రీ జవహర్‌లాల్‌ను గురించి పూర్తి నిడివి గల చిత్రాన్ని తయారుచేయడానికి తమ మంత్రిత్వ శాఖ పథకం తయారుచేసిందనీ, జవహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధి వారికి దానికి నిమిత్తం లేదనీ కేంద్ర సమాచార రేడియో మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ఆ మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో వెల్లడించారు. ఈ చిత్రాన్ని నిర్మించడానికి ఒక ప్రఖ్యాత నిర్మాతను కోరడం జరిగిందని, కూడ ఆమె చెప్పారు.

డాక్యుమెంటరీ చిత్రాలు ఉన్నత ప్రమాణాల నందుకోవాలనీ, కేవలం ప్రచారంకోసం తయారు చేసే ఫిల్ములుగా వుండరాదనీ అనేక మంది సభ్యులు ఈ సమావేశంలో సూచించారు. శ్రీమతి ఇందిరా గాంధి సమాధానం చెపుతూ, డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణాన్ని గురించి తమ మంత్రిత్వ శాఖ క్షుణ్ణంగా పరిశీలించినదనీ, భవిష్యత్తులో ఉన్నత ప్రమాణాలలో వాటిని తయారుచేయాలనీ, ఒక్కొక్క మంత్రిత్వ శాఖకూ నిర్ణీత సంఖ్యలో డాక్యుమెంటరీ చిత్రాలను తయారు చేసే బాధ్యత తమ మంత్రిత్వ శాఖకు లేదనీ తెలియచేశాయనీ అన్నారు.

కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వ శాఖకు అతి ప్రముఖ పాత్ర వున్నందున, దాని కార్యకలాపాలను విస్తృతపరిచి, అదనపు నిధులను కేటాయించాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా కోరారు.

ఫిల్ముల సెన్సారు షిప్‌ను గురించి చర్చ జరిగింది. దేశంలోని ఫిల్మ్ పరిశ్రమ ఉన్నత ప్రమాణాలుగల ఫిల్ములను తయారుచేయడం లేదని అనేక మంది సభ్యులు ఫిర్యాదుచేశారు. బాక్సాఫీసు ఫిల్ములను తయారు చేయాలనీ, లాభాలను గుంజుకోవాలన్న దృష్టితోనే నిర్మాతలు ఫిల్ములు తీస్తున్నారనీ, సాంఘిక ప్రమాణాలను పెంపొందించే ఫిల్ములురావడంలేదనీ వారన్నారు. ఫిల్మ్ సెన్సారు బోర్డుకూడా ఇందుకు తగినట్టుగా తోడ్పడడంలేదని సభ్యులన్నారు.

శ్రీమతి గాంధి సమాధానం చెపుతూ, అది చాలా జటిలమైన సమస్యలనీ, అయినప్పటికీ తమ మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదనీ, హిందీ మాతృభాషకాని ప్రాంతాలకు హిందీలో సుదీర్ఘమైన వార్తా వాహినిని ప్రసారం చేయడానికి కొన్ని ఇబ్బందులున్నాయనీ, ఆ ప్రాంతాలవారికోసం ఆకాశవాణి ఒక హిందీ వార్తా వాహినిని ప్రసారం చేస్తున్నదనీ అన్నారు.

ఎస్. ఎన్. ఏ. పి. వారి బభ్రువాహన చిత్రంలో ఎన్. వరలక్ష్మి, ఎన్. టి. రామారావు

"స్త్రీలు పొదుపును అలవరచుకోవాలి"

కర్నూలులో మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఉద్బోధ

("ఆంధ్ర జ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబర్ 8 — ముఖ్యసేవికలు గ్రామాలకు వెళ్ళేటప్పుడు కొన్ని కష్టాలు, కొన్ని చిక్కులు ఎదుర్కొనవలసి వస్తున్నట్టు తనకు ఫిర్యాదులు వచ్చిన మాటనిజమేనని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి ఇటీవల కర్నూలు జిల్లా ముఖ్యసేవికలు, గ్రామసేవికల మహాసభలో వెల్లడించారు. ప్రారంభంలో జిల్లా శ్రీ జనాభ్యుదయాధికారిణి కుమారి ఎస్. కుసుమాబాయి స్వాగతం చెప్పారు.

ముఖ్య సేవికలు, గ్రామ సేవికలు గ్రామాలకు వెళ్ళినప్పుడు పడే కష్టాలు అందరికీ తెలిసినవేనని. కాని వారు చాల ధైర్యంగా నీతి, నిజాయితీతో తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చాలని, పురుషులు, స్త్రీలు కలసిమెలసి పని చేసినప్పుడే సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయని మంత్రిణి అన్నారు.

పురుషులు స్త్రీలను చులకన చేస్తే, పురుషులకే గాక, దేశానికి ముప్పు కలుగుతుందని శ్రీ స్థానం చాల గొప్పదని, అందుకే మహాత్మా గాంధీజీ శ్రీ జీవితాన్ని బాగుపరచాలని, సమాన హక్కులు కలుగజేశారని ఆమె అన్నారు.

స్త్రీలు తమ కుటుంబాలను పొదుపుగా చేసుకొంటే బాగుంటుందని, శ్రీ జనాభ్యుదయ శాఖలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేస్తానని ఆమె అన్నారు, కుమారి టి. దయానిధి వందన సమర్పణ చేశారు.

కర్నూలు జిల్లాలో శ్రీ జనాభ్యుదయ కార్యక్రమాలు సంతృప్తికరంగా లేవని, కాన ప్రతి పంచాయతీ సమితిలో వున్న ముఖ్యసేవికలు గ్రామాలలో నివసించే స్త్రీలకు తోడ్పడాలని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు.

రిటైర్డు కలెక్టరు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు మహాసభను ప్రారంభించారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ కె. వెంకటరెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ ఎస్. దొరస్వామి కూడా మాట్లాడారు.

కాకినాడలో వన్య మృగ సంరక్షణ వారోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, అక్టోబర్ 8 — గత మూడవ తేదీన ఇక్కడ సూర్యకళా మందిరంలో జరిగిన వన్యమృగ వారోత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్ ప్రారంభోత్సవం చేశారు. జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ సి. ఎన్. రావు స్వాగతం చెప్పారు.

శ్

లడఖ్‌లోని రెజాంగ్‌లా ప్రాంతంపై చైనా వాదన

పూర్తిగా దురాక్రమణ వైఖరితో కూడుకొన్నదని భారత విదేశాంగశాఖ లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—

లడఖ్‌లోని రెజాంగ్‌లా 1959 నవంబర్‌నాటికి వాస్తవంగా 'అధీనంలో వున్న రేఖ'కు ఆవల చైనీస్ భూ భాగంలో వున్నదని పెకింగ్‌ప్రభుత్వం చేస్తున్న వాదన దురాక్రమణ పూరితంగాను, విపరీతమైనదిగాను వున్నదని భారత విదేశాంగ శాఖ ఒక లేఖలో పేర్కొన్నది.

ఈ లేఖలను నేడక్కడ చైనీస్ రాయబార కార్యాలయం వారికి అందజేశారు.

చైనా-ఇండియా సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించు కొనడానికి భారత ప్రభుత్వం వ్యతిరేకత చూపుతున్నదని, అంతేకాకుండా చైనీస్ భూభాగంలో రెచ్చగొట్టే చర్యలను జరుపుతున్నదని పెకింగ్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను తిరస్కరిస్తూ ఇవి వాస్తవాన్ని పూర్తిగా తారుమారు చేసేవిగా వున్నవని లేఖలో తెలియజేశారు.

శాంతియుత సంప్రతింపులకు ప్రాముఖ్యం చూపుతున్నది చైనాయేనని, అంతే కాకుండా ఇండియాపై చైనికంగా అది వత్తిడి తీసికొని వస్తున్నదని, భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నదని లేఖలో స్పష్టం చేశారు.

1964 పెకింగ్ గోష్ఠికి హాజరు కావలసిందిగా తాము పంపిన ఆహ్వానాన్ని భారత ప్రభుత్వం తిరస్కరించడం దాని దురుసు వైఖరికి నిదర్శనమన్న చైనా వాదన పూర్తిగా తటస్థమైనదని మరొక లేఖలో పేర్కొన్నారు.

సరిహద్దు సమస్యపై గౌరవప్రదమైన ప్రాతిపదికపై సంప్రతింపులు ప్రారంభించడానికి ముందుకు రాకుండా, ఇండియాతో మైత్రిని పెంపొందించడాన్ని గురించి చైనా ప్రకటనలు చేయడం ప్రపంచాభిప్రాయాన్ని తప్పుదారి పట్టించడానికేనని లేఖలో తెలియజేశారు.

సామ్రాజ్య విస్తరణకు సైన్సు వినియోగానికి చైనా యత్నం

సామాన్య విస్తరణ ద్వారా అగ్రరాజ్యం కావాలన్న తన తలలను నిజం చేసుకునే నిమిత్తం శాస్త్రీయ విజ్ఞానాన్ని వినియోగించుకొనడానికి దాతృహంకారులయిన చైనీస్ ప్రభుత్వానేతలు ప్రయత్నిస్తున్నారని ఇండియా నేడు ఆరోపించింది.

అణు విజ్ఞానాన్ని యుద్ధ ప్రయోజనాలకే వినియోగించాలని చైనా బాహాటంగా వాదించినంతకాలం అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించాలని కోరుకొంటున్న భారత ప్రజలకాని, ప్రభుత్వంకాని చైనాతో శాస్త్రీయంగా, సాంస్కృతికంగా ఎలాంటి ఒప్పందాన్ని కుదుర్చుకొనడం జరగదని ఇండియా పెకింగ్‌కు తెలిపింది.

ఇక్కడ చైనీస్ రాయబార కార్యాలయానికి నేడు అందజేసిన లేఖలో భారత ప్రభుత్వం ఈ విషయాలను పేర్కొన్నది.

1964 పెకింగ్ గోష్ఠిలో పాల్గొనడానికి ఇండియా తిరస్కరించడంపై చైనీస్ విదేశాంగశాఖ జూన్ ఎనిమిదిన తేదీన ప్రాసిన లేఖకు ఇది ప్రత్యుత్తరం.

భారత ప్రభుత్వం లేఖలో ఇలావుంది: "1964 పెకింగ్ గోష్ఠిలో పాల్గొనవలసిందిగా భారతీయ శాస్త్రవేత్తల సంఘాన్ని కోరుతూ చైనీస్ ప్రభుత్వం పంపిన రెండు ఆహ్వానాలను ఢిల్లీలోని చైనీస్ రాయబార కార్యాలయం 1964 ఏప్రిల్ 20 వ తేదీన విదేశాంగ శాఖకు అందజేసింది.

"చైనీస్‌సేనలు భారతీయ భూభాగాన్ని ఆక్రమించుకొన్నందువల్ల, తద్వారా ఇండియా ప్రాదేశిక సమగ్రతను చైనా ఉల్లంఘించినందువల్ల ఆ గోష్ఠిలో పాల్గొనే నిమిత్తం ఇండియా నుంచి ఎవరినీ పంపడానికి సాధ్యపడదని మే నాల్గవ తేదీన చైనీస్ రాయబార కార్యాలయానికి తెలియజేయడం జరిగింది.

"దానిపై చైనా ఒక లేఖను వ్రాస్తూ ఈ సమాధానం ఇండియా దురుసు వైఖరికి నిదర్శనంగా పేర్కొన్నది.

"ఇండియా, చైనా ప్రజల మధ్య మైత్రిని పటిష్ఠం చేయాలని అంతర్జాతీయ, సాంస్కృతిక శాస్త్రీయ సంబంధాలను పెంపొందింపచేయాలని తాము ప్రగాఢంగా వాంఛించడం వల్ల ఇండియాకు ఆహ్వానాలను పంపామని కూడా చైనా వివరించింది.

"అయితే ఈ ఆహ్వానాలు అందడానికి ముందు అంటే 1962 అక్టోబర్‌లోనే భారత భూభాగంపై చైనీస్ దాడి జరిగివుండువల్ల చైనా తన లేఖలో ఉభయ దేశాల ప్రజల మైత్రిని గురించి పేర్కొనడం ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని మోసపుచ్చడమే కాగలదు.

"ఇక చైనా లేఖలో పేర్కొన్న "అంతర్జాతీయ, శాస్త్రీయ, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల అభివృద్ధి"కి సంబంధించిన విషయాన్ని తీసికొన్నట్లయితే ప్రపంచంలోని మెజారిటీ దేశాలు సంతకాలు చేసిన అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని చైనా బాహాటంగా వ్యతిరేకించిన విషయం అందరకు విదితమే. తాము ఆటంబాంబు ఉత్పత్తికి కృతనిశ్చయులమైనామని కూడా చైనా ప్రకటించింది.

"దీనినిబట్టి తమ దేశంలో 65 కోట్ల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శాంతియుత ప్రయోజనాలకు గాక సామ్రాజ్యాన్ని విస్తరించుకొనడానికి శాస్త్రీయ విజ్ఞానాన్ని వినియోగించుకొనాలని చైనీస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్న విషయం స్పష్టమవుతున్నది.

"సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించవలసి వున్నదని చైనా తన లేఖలో ప్రస్తావించింది. ఈ దృష్టితోనే అరుణ్ అఫ్రో-ఆసియన్ దేశాలు కొలంబోలో సమావేశమై ఇండియా, చైనాలు ఆమోదించే నిమిత్తం కొన్ని ప్రతిపాదనలు చేశాయి. వాటిని ఇండియా ఆమోదించింది. చైనా ఆ విధంగా చేయలేదు. చర్చలకు అనువైన వాతావరణాన్ని సృష్టించాలని చైనా ప్రగాఢంగా భావిస్తున్నట్లయితే కొలంబో ప్రతిపాదనలను ఎట్టి మినహాయింపులు లేకుండా ఆమోదించాలి. అప్పుడే ఉభయ దేశాల మధ్య చర్చలు ప్రారంభం కావడానికి వీలవుతుంది."

వరద బాధితులకు హైదరాబాద్ కార్పొరేషన్ విరాళం

11 వేల రూపాయలు మంజూరుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, అక్టోబర్ 7 — ఇటీవల సంభవించిన వరదలకు మాచెర్ల పట్టణంలోను, ఇతర ప్రాంతాలలోను ప్రాణ నష్టం జరిగి నందుకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విన్న తన సంతాపాన్ని ప్రకటించింది.

మాచెర్లలో వరదకు గురిఅయినవారి సహాయార్థం 11 వేల రూపాయలను విరాళంగా యివ్వడానికి కార్పొరేషన్ నిర్ణయించింది.

కార్పొరేషన్ సమావేశానికి మేయర్ శ్రీ శ్యామరావు అధ్యక్షత వహించారు.

వరదలవల్ల జరిగిన నష్టంపై సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ సాంబమూర్తి తీర్మానాన్ని ప్రతిపాదించగా తీర్మానాన్ని అధ్యక్షుడు ప్రతిపాదించాలని కాంగ్రెసు మునిసిపల్ పార్టీ నాయకునితో సహా పెక్కుమంది సభ్యులు సూచించారు. ఈ సూచనను ఆమోదించడం జరిగింది.

నాల్గవ ప్రణాళికలో వివిధ రంగాలలో పెట్టుబడులు

ప్లానింగ్ కమిషన్‌చే సవరించబడిన అంచనాల తయారీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 — నాల్గవ ప్రణాళికలోని వివిధ రంగాల పెట్టుబడుల అంచనాలను 22500 కోట్ల రూపాయలకు కొద్దిగా ఎక్కువగా వుంటే విధంగా ప్లానింగ్ కమిషన్ సవరించినట్లు తెలియ వచ్చింది.

దీని ప్రకారం ప్రభుత్వ రంగంలో పెట్టుబడి 15,600 కోట్ల రూపాయలు, ప్రయివేట్ రంగంలో పెట్టుబడి 6,900 కోట్ల రూపాయలు వుంటుంది.

ఈ మొత్తాలను నిర్ణయించే సందర్భంలో అర్థికాభివృద్ధి అరు, ఆరున్నర శాతం వుండాలన్న విషయాన్ని ప్లానింగ్ కమిషన్ దృష్టిలో పెట్టుకొన్నది.

వ్యవసాయ రంగానికి సంబంధించిన కార్యక్రమాలను అయిదు శాతం అభివృద్ధి వుండే విధంగాను, పారిశ్రామిక రంగానికి సంబంధించిన కార్యక్రమాలను 12 శాతం అభివృద్ధి వుండే విధంగాను రూపొందించడం జరిగింది.

వ్యవసాయ రంగంలో పెట్టుబడి 2180 కోట్లు, ఇరిగేషన్‌కు 1000 కోట్లు విద్యుచ్ఛక్తికి 2000 కోట్లు, పరిశ్రమలకు 6200 కోట్లు, రవాణా కమ్యూనికేషన్లకు 3600 కోట్లు పెట్టుబడి వుండగలదని తెలియవచ్చింది.

విద్యా రంగానికి 1400 కోట్ల రూపాయలు, ఆరోగ్య కార్యక్రమాలకు 1100 కోట్ల రూపాయలు తాత్కాలికంగా కేటాయించ గలరని తెలుస్తున్నది.

ప్లానింగ్ కమిషన్ ప్రస్తుతం నాల్గవ ప్రణాళికపై తన నోట్‌కు తుదిరూపాన్ని యిస్తున్నది. కేంద్ర మంత్రివర్గం అక్టోబర్ 13వ తేదీన ఈ నోట్‌ను పరిశీలిస్తుంది.

రాష్ట్రాల ముఖ్యమంత్రుల పరిశీలనకు పంపవలసి వున్న ముసాయిదా మెమొరాండాన్ని కూడా కమిషన్ 13 తేదీలోగా పూర్తి చేయగలదని భావిస్తున్నారు.

ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ ఏర్పాటుకు శాసనం

పార్లమెంటు వచ్చే సమావేశంలో చేయడానికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—

ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థను ఏర్పాటు చేసే నిమిత్తం పార్లమెంట్ వచ్చే సమావేశంలో శాసనాన్ని తీసికొని రావాలని భారత ప్రభుత్వం నేడిక్కడ ఉన్నత స్థాయిలో నిర్ణయించింది.

ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరలను ఉత్పత్తిదారుడు పొందేటట్టు చేయడం, నిర్ణీత ధరలకు సరకులు వినిమయదారునికి లభించేటట్టు చేయడం ఈ వాణిజ్య సంస్థ లక్ష్యం.

1965 జనవరి ఒకటవ తేదీ నుంచి పని చేయగల ఈ వాణిజ్య సంస్థ ధరల పెరుగుదలను నిరోధించడానికి వీలుగా ఆహార ధాన్యాలను తగినంతగా నిల్వచేసి, ప్రభుత్వం నిర్దేశించిన ధరల వ్యవస్థ పరిమితిలో వాణిజ్యం జరిగేటట్టు చూస్తుంది.

సంస్థ చట్టబద్ధమైనదిగా వుండాలని ప్రభుత్వం ఇప్పుడు సంకల్పించింది.

సంస్థ కార్యకలాపాలు ప్రారంభ దశలో దక్షిణాదిలో ఆరంభం కావాలని, నియ్యం, ధాన్యం వాణిజ్యాన్ని మాత్రమే అది నిర్వహించాలని నిశ్చయించారు.

స్వతంత్ర ప్రతిపత్తిగల వాణిజ్య సంస్థగా ఈ సంస్థ పని చేయాలని కూడా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

ప్రభుత్వం చేయనున్న ఏర్పాట్ల ప్రకారం ముఖ్యమైన ఆహార ధాన్యాలను నిల్వచేసిన ఏ వ్యక్తికైనా సరకును సంస్థకు అమ్మవలసిందిగా ఏ రాష్ట్ర ప్రభుత్వమయినా కోరవచ్చును.

దక్షిణాఫ్రికాతో వాణిజ్యం ద్వారా పాకిస్తాన్ సాలుకు కనీసం పది కోట్ల రూపాయల మేరకు విదేశమారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నదని కరాచీ వార్త.

3500 టన్నుల ఆంధ్ర బియ్యం

మైసూరు రాష్ట్రానికి సప్లయి

బెంగుళూరు, అక్టోబర్ 7—మైసూరు ప్రభుత్వానికి సత్వరమే 3500 టన్నుల బియ్యాన్ని సప్లయి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినదని, సరకు తూకారంలోనే బెంగుళూరు రాగలదని నేటి రాత్రి అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

దీనికితోడు మద్రాసునుంచి వేయిటన్నుల బియ్యం, కోయంబత్తూరునుంచి వేయిటన్నుల బియ్యం ఒకటి రెండు రోజులలో రాగలవు.

మైసూరు మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని అహార శాఖ మంత్రి శ్రీ బలరామరెడ్డిని కలుసుకొని తమ రాష్ట్రానికి బియ్యాన్ని సప్లయి చేయవలసిందిగా కోరినట్టు హైదరాబాద్ నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

"సరిహద్దు వివాదంపై సంప్రతింపులకు చైనా వైఖరి మారాలి"

—కయిరోలో శ్రీ శాస్త్రి స్పష్టీకరణ

కయిరో, అక్టోబర్ 7—

భవిష్యత్తులో ఇండియా, చైనాలమధ్య సంభాషణలు ప్రారంభం కావడానికి వీలుగా చైనా వైఖరిని మార్చవలసినది కొలంబో రాజ్యాలేనని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఇక్కడ చెప్పారు.

"అల్ అహ్రాం", "అల్ అఖ్బార్" పత్రికలకు ఇచ్చిన రెండు ఇంటర్వ్యూలలో శ్రీ శాస్త్రి ఇలా చెప్పారు:

"చైనాతో శాంతిని ఇండియా వాంఛిస్తున్నది. కాని దురదృష్టవశాత్తు చైనా నుంచి అందుకు అనుగుణంగా సమాధానంలేదు.

"మనము కోరుకొంటున్న శాంతి పరిరక్షణకు కొలంబో రాజ్యాలు మరి ఒక్కసారి కృషి చేయడం ఒక్కటే మార్గం."

ఇండో - పాకిస్తాన్ సంబంధాలు

ఇండో-పాకిస్తాన్ సంబంధాలను గురించి శ్రీ శాస్త్రి మాట్లాడుతూ, ఈ రెండు దేశాలు శాంతి, స్నేహాలతో మెలగడం అవసరమని అన్నారు.

ఇండియాలో ఆర్థికవ్యత్యాసాలను తగ్గించడానికి ప్రభుత్వం కొత్త సాంఘిక చట్టాలను ప్రతిపాదించగలదని శ్రీ శాస్త్రి చెప్పినట్టు "అల్ అహ్రాం" విలేకరి పేర్కొన్నారు.

ఈ ఇంటర్వ్యూను అల్ అహ్రాం పత్రిక శ్రీ శాస్త్రి ఫొటోతో సహా ప్రచురించింది.

శ్రీ స్వర్ణసింగ్ ఇంటర్వ్యూ

అల్‌ను మోరియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ సరిహద్దు వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ తన దురాక్రమణ ఫలితాలను అనుభవించడానికే చైనా నేవరతుగా సంభాషణలు జరగాలని కోరుతున్నదని అన్నారు.

సంప్రతింపులు ప్రారంభం కావడానికి ముందు దురాక్రమణ ఫలితంగా సంక్రమించిన భూభాగంనుంచి చైనా వైదొలగాలని ఆయన స్పష్టం చేశారు.

నెహ్రూకు కయిరో సభ శ్రద్ధాంజలి

కయిరో, అక్టోబర్ 7— అఖిలరాజ్యాల శిఖరాగ్ర సభ నేడు జవహర్‌లాల్ నెహ్రూ స్మృతికి శ్రద్ధాంజలిని ఘటిస్తూ ఒక నిముషం మౌనాన్ని పాటించింది.

నేటి ఉదయంసమావేశంలో ప్రసంగించిన ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రూమా ఈ మేరకు సూచన చేయగా సభవారు దీనిని పాటించారు.

ప్రెసిడెంట్ టిటో

కయిరో, అక్టోబర్ 7— యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో అలీన రాజ్యాల శిఖరాగ్ర సభకు నేడు హాజరయినారు. స్వల్ప అస్వస్థత కారణంగా నిన్న ఈ సమావేశానికి హాజరు కాలేదని ఆయనకు నేడు పూర్తి స్వస్థత చేకూరిందని యుగోస్లావియా దౌత్య కార్యాలయం వారు తెలియజేశారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, అక్టోబర్ 7—

ఓపెనింగ్	31.71
క్లోజింగ్	31.85

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికల వివాదం

నాదెండ్ల బి. డి. ఓ. సాక్ష్యం కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 7—శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎన్నికవివాదాన్ని విచారిస్తున్న ఎన్నికల ట్రిబ్యూనల్ న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి ముందు నాదెండ్ల బి. డి. ఓ. శ్రీ అర్. నరసింహారెడ్డి తరిని నేడు సాక్ష్యమిచ్చారు.

నాదెండ్ల సమితి సర్వసభ్య సమావేశం 1961 డిసెంబర్ 15 వ తేదీన జరిగినదని, 1961-62 సవరించిన బడ్జెట్టును, 1962-63 బడ్జెట్టు అంచనాలను ఆమోదిస్తూ ఒక తీర్మానాన్ని చేశారని శ్రీ నరసింహారెడ్డి చెప్పారు.

1962 మార్చి 15 వ తేదీన సమావేశంలో 1961-62 సంవత్సరానికి సంబంధించిన పరిపాలనా నివేదికను తీర్మానం రూపంలో ఆమోదించారని, 1962 మే 21 తేదీన 1962-63 ఆయవ్యయ నివేదికను ఆమోదించారని ఆయన తెలిపాడు.

కొన్ని అంశాలకు అధిక వ్యయం అయినట్టు, ఇతర పద్దుల నుంచి విభజనను మళ్ళించడంద్వారా ఈ అధిక వ్యయాన్ని భరించినట్టు వ్యయ నివేదికలో పేర్కొన్నారని ఆయన అన్నాడు.

1961 జనవరి 27 వ తేదీన జరిగిన సమితి సమావేశంలో 1960-61 సవరించబడిన బడ్జెట్టును, 1961-62 బడ్జెట్టును ఆమోదించడం జరిగినదని, ఈ సమావేశంలో 25 మంది సభ్యులుపాల్గొన్నారని, వారు రిజిస్టర్‌లో సంతకాలు చేశారని ఆయన వివరించాడు.

49 వేల రూపాయలను వేరు పద్దులకు మళ్ళించడానికి సమితి తన అంగీకారాన్ని తెలిపినదని సదరు వేదికల రూపాయలను మంజూరుచేసి, ఈ మేరకు ప్రభుత్వానికి సిఫారసు చేసినదని ఆయన అన్నారు.

స్థాయీసంఘం సమితి సమావేశాల నోటీసులను జారీచేసిన విషయంలోగాని, ఎజెండాను అందజేసే విషయంలోగాని ఎటువంటి ఫిర్యాదులు లేవని ఆయన చెప్పారు.

స్థాయీసంఘం సమావేశానికిగాని, సమితి సమావేశానికిగాని అరు రోజుల ముందు నోటీసును అవసరమని, అలాగే ఎజెండాను 12 రోజుల ముందు రూపొందించాలని ఆయన అన్నాడు.

సాధారణ పద్దుల నుంచి ఎడు పుల వసకం రికవరీల నుంచి 52 వేల రూపాయలను గ్రామీణ గృహ నిర్మాణ పథకానికి కేటాయించడానికి ఆయవ స్థాయీ సంఘం 30-1-62 తేదీగల తీర్మానం క్రింద ఆమోదించినదని ఆయన చెప్పారు.

ఈ పథకం క్రింద జగ్గాపురంనుంచి బుజబాలకోసం దరఖాస్తు చేసినవారిలో ఆరుగురు కమ్మవారు, 15మంది హరిజనులు వున్నారని, జగ్గాపురం ఫిరంగిపురం నియోజకవర్గం నెలవలి గ్రామమని ఆయన అన్నాడు.

ఒక బుజబాలకు దరఖాస్తుకు మార్జినేట్ బాండ్‌ను జతపరచడం జరిగినదని మరి రెండు దరఖాస్తులపై అసీసు ముద్రలులేవని, మరొక దరఖాస్తు విషయంలో 1961 నిజ్రవరి 25 వ తేదీన వేల రూపాయలను నుంజాడు చేశామని, అసలు 700 రూపాయలే గ్రాంటు చేయవలసిందిగా సిఫారసుపత్రంలో వున్నదని, అలాగే మరొకదరఖాస్తువిషయంలో గ్రామాధికారి 1,200 రూపాయలను సిఫారసు చేయగా రెండు వేల రూపాయలను నుంజాడు చేశానని ఆయన చెప్పాడు.

అమ్మావో, అక్టోబర్ 6 — పోర్చుగీస్, ఇండియాల వాణిజ్య ఒప్పందాన్ని పునరుద్ధరించే విషయమై చర్చలు జరపడానికి భారతీయ వాణిజ్య ప్రతినిధి వర్గం ఒకటి అక్టోబర్ 23వ తేదీన ఇక్కడకు వస్తున్నది.

"భారత కమ్యూనిస్టు పార్టీలో డాంగేకు స్థానం లేదు"

విజయవాడ సభలో శ్రీ సుందరయ్య ప్రకటన

విజయవాడ, అక్టోబర్ 7 — బ్రిటిష్ ప్రభుత్వానికి శ్రీ డాంగే వ్రాసిన లేఖలు నిజమైనవిగా విరూపితమయి నందువల్ల భారత కమ్యూనిస్టు పార్టీలోడాంగేకుఇంకెంతమాత్రం స్థానం లేదని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడిక్కడ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభకు హాజరయిన మూడువందలమంది ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ డాంగేవర్గం జాతీయసమితిలోని అధిక మెజారిటీతో మార్క్సిజం-లెనినిజం సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నాడు.

తమదే నిజమయిన కమ్యూనిస్టు పార్టీ అని ఆయన ప్రకటించారు. జాతీయ సమితి సమావేశంనుంచి 32 మంది సభ్యులు వాకౌట్ జరపడానికి దారితీసిన పరిస్థితులను గురించి, తెనాలిలో అతివాదుల దాడుల పర్యవసానాలను గురించి ఆయన వివరించారు.

శ్రీయుతులు ఉద్దరాజు రామం, కె. ఎల్. నరసింహం గుంటూరు బావయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, వజ్రవేలు చెట్టియార్లతో మహాసభ ఒక అధ్యక్ష వర్గాన్ని ఎన్నుకొన్నది.

టోగ్లియాటీ, బెంజమిన్‌చేవిస్, జవహర్‌లాల్ నెహ్రూల మృతికి మహాసభ తన సంతాపాన్ని తెలియజేసింది.

తమ పార్టీలో 27 వేల మంది సభ్యులు వున్నారని శ్రీ సుందరయ్య తెలియజేశారు.

శ్రీకాకుళంలో నాటక ప్రదర్శన

శ్రీకాకుళం, అక్టోబర్ 8— శ్రీకాకుళం శ్రీ రామకృష్ణ థియేటర్‌లో నాట్య కళా నికేతన్ వార్షికోత్సవం సందర్భంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ గోర్లె శ్రీరాములు నాయుడుకు ఘన స్వాగతం యిచ్చారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ అంబటిరావు తమిటయ్య అధ్యక్షత వహించారు. వేదికపై గార సమితి అధ్యక్షులు శ్రీ గొండు నరసింగరావునాయుడు, శ్రీ మజ్జి తులసీదాసుకు కూడా పూలమాలలు వేసి గౌరవించారు. నికేతన్ తరఫున శ్రీచిలకా కృష్ణదాసు పద్యరత్నాలు సమర్పించారు. నాట్య కళా నికేతన్ వ్యవస్థాపకులు శ్రీ తిమ్మరాజు శివరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ టి. వి. శివరావు రచించిన "త్యాగం" నాటకాన్ని కొనియాడారు. పేర్లాక్ పాడిన స్టేట్‌బ్యాంకి ఏజంటుగారి కుమార్తె రమణకుమారికి రజతపాత్ర బహూకరించారు.

"త్యాగం" నాటకం ప్రథమ రంగం చదివిన హార్మోనియంను, శ్రీ బండారు చిట్టిబాబుకు బహూకరించి నిర్ణయించారు.

అలీన రాజ్యాల శిఖరాగ్ర సభ :

"వలసతత్వ నిర్మూలన జరగనదే శాంతియుత సహజీవనం పొసగదు"

—ఇండోనీసియా ముసాయిదా తీర్మానం

కయిరో, అక్టోబర్ 7—

ప్రపంచంలో వలసతత్వాన్ని పూర్తిగా నిర్మూలించేవరకు శాంతియుత సహజీవనం సాధ్యపడదని పేర్కొంటూ అలీనరాజ్యాలసర రాజకీయ సంఘంలో ఇండోనీసియా ఒక ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించింది.

ఈ ముసాయిదాను యుగోస్లావియా, అరబ్ రిపబ్లిక్ మధ్యతూర్పు భారత ప్రతినిధి వర్గం గట్టిగా ప్రతిఘటించ గలదని అనుకొంటున్నారు.

దీనితో ఈ మహాసభలో ప్రధాన సమస్యయైన సహజీవనం వివాదగ్రస్తమైన అంశంగా మారింది.

ఇండోనీసియా ముసాయిదాను గని. కంబోడియాలు పూర్తిగా బలపరచగలవని, పోలియా, నేపాల్, క్యూబాలు పాక్షికంగా బలపరచగలవని విశ్వసించబడుతున్నది.

ఇండోనీసియా ముసాయిదా తీర్మానం ఇది :

"శాంతియుత సహజీవన సిద్ధాంతం ప్రజలందరికీ స్వేచ్ఛ ఇచ్చే హక్కుపై ఆధారపడి వుంది. అంటే తనదాకా లక్ష్యాలను అనుసరించడం రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలను రూపొందించుకొనే హక్కు ప్రతి దేశానికి వుంటుంది.

"ప్రపంచంలో వలసతత్వం, సామ్రాజ్యవాదం నిర్మూలించబడకుండా మిగిలివున్నంత కాలం రాజ్యాల మధ్య శాంతియుత సహజీవనం సాధ్యపడదు. కాబట్టి అంతర్జాతీయ సంబంధాలలో ఈ శక్తుల ప్రాబల్యాన్ని కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు, అభివృద్ధి పథం కాముక దేశాలు అరికట్టాలి.

"శాంతియుత సహజీవనం ఏ రకం ఆధిపత్యాన్ని అయినా ప్రతిఘటిస్తుంది. సమానమైన బలంకల దేశాలు ఒకదానిపై మరొకటి ఆధిక్యతను సంపాదించుకోవాలని. తత్ఫలితంగా విభిన్న వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవనం సాధ్యపడుతుంది.

"సమానమైన బలం లేని దేశాలమధ్య శాంతియుత సహజీవనం సాధ్యంకాదు. బలవంతమైన దేశం, బలహీనమైన దేశంపై ఆధిపత్యానికి యత్నిస్తుంది. అంతేగాకుండా పైనిక కూటాలలో సభ్యత్వంగల తమ భూభాగంలో విదేశ సైనిక స్థావరాలకు అనుమతించిన దేశాలలో శాంతియుత సహజీవనం వాటి పొరుగుదేశాలకు పొసగదు.

"అందువల్లనే అన్ని రకాల వలసలు, సామ్రాజ్యవాదం, నయా వలస విధానం, జాతి వివక్ష వున్నంతకాలం శాంతియుత సహజీవనం సాధ్యపడదు".

దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానాలు

కయిరో సభలో శ్రీ శాస్త్రి వివరణ

కయిరో, అక్టోబర్ 7—

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న అలీన రాజ్యాల సభలో ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్ష విధానాలను గురించి ప్రస్తావిస్తూ, ఆ దేశంపై దౌత్యరాజ్య సమితి గట్టి ఆర్థిక ఆంక్షలు విధించాలని, ముఖ్యంగా అయుధాలు, పెట్రోల్ ఆ దేశానికి సరఫరాకాకుండా నిషేధించాలని వివరించాడు.

ప్రపంచంలో ఏ ప్రాంతంలోను జాతి వివక్ష కొనసాగరాదని పేర్కొంటూ, పశ్చిమ దేశాలలో జాతి వివక్ష ఏ రూపంలోను కొనసాగకుండా అలీన రాజ్యాలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

ఆర్థిక సహకారం

ఆర్థిక సహకారాన్ని గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావిస్తూ ఇలాఅన్నాడు:

"విదేశాలనుంచి మరింత సహాయం పొందడానికి ఈ పథకాన్ని రూపొందించడం. అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశం తన వనరులను సమీకరించుకొనడమే ఈ పథకం ఉద్దేశం, మేము మా స్వశక్తిపై విశ్వాసాలని కోడుకొంటున్నాం. అందులకు మాకు తగు స్థోపత లేనప్పుడు మాత్రమే సహాయం కోరుతున్నాం. ఆ సహాయం కూడా సాధ్యమైనంత ఎక్కువ పుండాలని కాదు; సాధ్యమైనంత తక్కువ తీసికొనాలన్నదే మా ఉద్దేశం. ఆనహాయాన్ని స్వేచ్ఛగా వినియోగించుకొని హక్కుమాకు వుండాలి."

ప్రపంచ పరిస్థితి

ప్రపంచంలో ఉద్రిక్తత చాలవరకు సడలినప్పటికీ, శాంతియుత వాతావరణం నెలకొనలేదని, దక్షిణ, ఆగ్నేయ ఆసియాలో సంఘర్షణ, ఉద్రిక్త వాతావరణం కొనసాగుతున్నదని ప్రధాని శాస్త్రి చెప్పారు. అయన ఇంకా ఇలా వివరించారు:

"వియత్నాం, లావోస్‌లో సంఘర్షణ కొనసాగుతున్నది. సైప్రస్ సంక్షోభం నుంచి బయట పడలేదు. కారియన్ ప్రాంతంలో ఉద్రిక్తత సమసిపోలేదు. మా ఉత్తర సరిహద్దులలో కూడా ఉద్రిక్తత అలాగే వుంది. కొలంబోలో సమావేశమైన అలీన రాజ్యాల ప్రతిపాదనలను మేము ఆమోదించి నప్పటికి చైనాకుంచి ఇంతవరకు ఆమోదపూర్వక సలహా సమాధానం రాలేదు.

"అయినా అన్ని విభేదాలను శాంతియుత సంప్రతింపులద్వారానే పరిష్కరించుకొనాలన్న విధానానికి ఇండియా కట్టుబడి వుంటుంది".

అలీన విధాన స్థాపకులలో ఒకరయిన జవహర్‌లాల్ నెహ్రూ దిగ్భ్రాంతిని గురించి ప్రస్తావిస్తూ, ఆయన అస్తమయం రాజకీయులనే గాక, ప్రపంచంలో శాంతికాముకులందరినీ కలవరపరచిందని శ్రీ శాస్త్రి అన్నాడు.

అలీన విధానం స్థాపకులలో ఒకరైన జవహర్‌లాల్ నెహ్రూ లేకపోయినప్పటికీ ఆయన పంచేశం ప్రపంచంలో శాంతి స్థాపనకు కృషి చేస్తున్న వారందరికీ ఉత్తేజ కారణమగలదని శ్రీ శాస్త్రి అన్నాడు.

జవహర్‌లాల్ మనమధ్య లేనప్పటికి భారత ప్రభుత్వం, ప్రజలు స్వాతంత్ర్యానికి, శాంతికి, అలీన, శాంతియుత సహజీవన సిద్ధాంతాలకు, జాతి వివక్ష, వలసలను నిర్మూలించడానికి శాయశక్తులా కృషి చేయగలరని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించాడు.

ప్రొద్దుటూరు గృహదహనాల కేసు

నిందితుడు నిర్దోషిగా న్యాయమూర్తి తీర్పు

ఒంగోలు, అక్టోబర్ 7—కృష్ణా జిల్లా ప్రొద్దుటూరు గృహదహనాల కేసులో నిందితుడుగా పేర్కొనబడిన మార్లగడ్డ కృష్ణ నిర్దోషి అని చైనల్ అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి. వి. అవధాని నేడు తీర్పు యిచ్చారు.

ప్రాసిక్యూషన్ తరఫున ఎనిమిదిమంది సాక్షులను విచారించ

ఆంధ్రప్రదేశ్‌లో వరద నిరోధక పథకాలు

అమలు జరిపే బాధ్యతను కేంద్రప్రభుత్వం వహించాలని ఆచార్య రంగా సూచన

విజయవాడ, అక్టోబర్ 8—

ఆంధ్రప్రదేశ్‌లో వరద నిరోధక పథకాలకు అధిక తర ప్రాధాన్యం యివ్వాలని, వాటిని అమలు చేసే విషయం రాష్ట్ర ప్రభుత్వానికి విడిచి పెట్టడానికి బదులు, కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్ జి. రంగా నేడిక్కడ సూచించారు

వరదల నిరోధానికి కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తయారు చేసిన పథకాలను ఆచార్య రంగా ప్రశంసించారు. కొత్త సంఘాలను నియమించడంవల్ల అనవసర జాప్యం జరుగుతుందని ఆచార్య రంగా పేర్కొన్నారు.

కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి ఆచార్య రంగా నేడు ఇక్కడకు వచ్చారు. వరదల నష్టాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం తక్కువ అంచనాలు వేస్తున్నందుకు ఆయన విమర్శించారు. ఆహార ధాన్యాల ఫలసాయం లక్షన్నర టన్నులు తగ్గగలదని ఆచార్య రంగా వివరించారు.

కయిరో సభలో ఇండియా సూచనకు హర్షం

చైనా అణ్వాయుధాలు ఉత్పత్తి చేయకుండా ఒప్పించడానికి ఒక రాయబార వర్గాన్ని పెకింగ్ పంపాలని కయిరో మహాసభలో ఇండియాచేసిన ప్రతిపాదనకు ఆచార్య రంగా నేడు హర్షం వెలిబుచ్చారు.

అయితే అధికారవ్యామోహం, సామ్రాజ్య విస్తరణ కాంక్షతో వున్న చైనా, సంక్షేమకర మానవాళిచేసే విజ్ఞప్తిని ఏనే స్థితిలో లేకపోవచ్చని ఆచార్య రంగా పేర్కొన్నారు.

కర్నూలు జిల్లాలో వరదలవల్ల పైర్లకు తీవ్ర నష్టం

జిల్లా పరిషత్తు అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబర్ 8 — కర్నూలు జిల్లాలో గత వారంరోజులుగా అతివృష్టివల్ల వేడుకనగ, జొన్న, కొర్ర పైర్లు దెబ్బతిన్నాయని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి తెలియజేశారు.

నందికొట్కూరు తాలూకాలో చాల గ్రామాలలో వరదల ఫలితంగా పైర్లు దెబ్బతిన్నవి. ఆళ్ళగడ్డ తాలూకాలో గత పక్షంరోజులనుంచి అతివృష్టివల్ల వేడుకనగ, పరిపైర్లు కూడా చాల దెబ్బతిన్నవి.

బనగానపల్లి, ఆత్మకూరు, నంద్యాల తదితర తాలూకాలలో వర్షాలవల్ల ఎంతనష్టమైనదీ పరిషత్తు ఇంజనీరు ద్వారా తెలుసుకొంటున్నానని అయన తెల్పారు.

మార్కెట్ పరిస్థితి చాలా హృదయ విదారకంగా వున్నదని, ప్రభుత్వం సహాయం అందించేయడంలో ఆలస్యం చేయలేదని చెప్పారు

ఈ గడ్డు పరిస్థితిలో రైతులు చాలా నిబ్బరంగా వున్నందుకు సంతోషం ప్రకటిస్తూ ఈ వర్షాలవల్ల కలిగిన నష్టాలకుగాను ఏమైన వృత్తులు కల్పించి ఆదుకోవాలన్నారు.

పట్టణంలో బియ్యానికి కటకట

కర్నూలు పట్టణంలో ఆహార ధాన్యాలకై ప్రజలు కటకట పడుతున్నారు. గత వారంలో "భారత్ బంద్" జరిగినప్పటినుంచి స్థానిక వ్యాపారస్తులు ఆహార ధాన్యాలు అమ్మాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మాలని, అలా అమ్మకపోతే లూటీ జరుగవచ్చుననే భయమున్నది. అదీగాక కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా మాట్లాడుటవల్ల కొన్ని చిల్లర దుకాణాలు తెరవడంలేదు. అయితే పోలీసు నిబ్బంది అక్కడి కక్కడే అల్లర్లు జరగకుండా చాల జాగ్రత్తగా వుంటున్నారు.

గత రెండు రోజులనుంచి హనుమాన్ కోఆపరేటివ్ స్టోర్స్, మిగతా సెంట్రల్ స్టోర్సువారు బియ్యం, జొన్నలు, గోధుమలు అమ్మకం చేస్తున్నారు. జిల్లా కలెక్టరు, జిల్లా పప్లయి ఆఫీసరు జిల్లాలో ఎక్కడా ఆహార కొరత లేకుండా చూడాలని చాల శ్రద్ధ వహిస్తున్నారు. చాల మంది పేదలు పనులుమాని రోజూ తెల్లవారు ఝామునుంచి "క్యూ"లో నిలబడి మనిషికి మూడు కిలోల బియ్యాన్ని సంపాదించుకో గలుగుతున్నారు. దీనివల్ల వారి ప్రతిరోజు కూలిపనులను పోగొట్టుకొంటున్నారు.

రాష్ట్ర స్వయంసేవక సంఘం

కర్నూలు జిల్లా రాష్ట్ర స్వయంసేవక సంఘం బహిరంగ సమావేశం స్థానిక మునిసిపల్ హైస్కూలు ఆవరణలో జరిగింది. శ్రీ గోల్వాల్కర్ ఉపన్యసిస్తూ పాకిస్తాన్ మత దేశంగానే వ్యవహరిస్తున్నదని, భారత దేశంలో నివసించే హిందువులకు మాత్రం తగినంత ప్రాధాన్యత లేదని, భారత దేశంపై ఏ దేశమైన దురాక్రమణ చేస్తే తమ సంఘం ఎదుర్కొంటుందని అన్నారు.

హోమియో డిస్పెన్సరీ ప్రారంభం

కర్నూలు పురపాలక సంఘం దాదాపు వెయ్యి రూపాయల వ్యయంతో కొత్తపేటలో ఏర్పాటుచేసిన మునిసిపల్ హోమియోపతి డిస్పెన్సరీకి మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీ డి. విశ్వనాథరెడ్డి ప్రారంభోత్సవం చేశారు, శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పల్లె శేషవాసు, తదితరులు ప్రసంగించారు. డాక్టర్ ఆర్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

జాతీయ సమైక్య వారోత్సవాలు

ప్లానింగ్ భోరం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన జాతీయ సమైక్య వారోత్సవాలను ఏర్పాటుచేసిన మునిసిపల్ హోమియోపతి డిస్పెన్సరీకి మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీ డి. విశ్వనాథరెడ్డి ప్రారంభోత్సవం చేశారు, శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పల్లె శేషవాసు, తదితరులు ప్రసంగించారు. డాక్టర్ ఆర్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

జాతీయ సమైక్య వారోత్సవాలు

ప్లానింగ్ భోరం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన జాతీయ సమైక్య వారోత్సవాలను ఏర్పాటుచేసిన మునిసిపల్ హోమియోపతి డిస్పెన్సరీకి మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీ డి. విశ్వనాథరెడ్డి ప్రారంభోత్సవం చేశారు, శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పల్లె శేషవాసు, తదితరులు ప్రసంగించారు. డాక్టర్ ఆర్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

తిరుపతి సంస్కృత విద్యాపీఠం అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీ భక్తదర్శన్ వెల్లడి

తిరుపతి, అక్టోబర్ 8—తిరుపతిలో గల కేంద్రీయ విద్యాపీఠం సర్వతోముఖాభివృద్ధిని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కేంద్ర విద్యాశాఖ ఉప మంత్రి శ్రీ భక్తదర్శన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

విద్యాపీఠంలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న అభ్యర్థుల సభలో ప్రసంగిస్తూ మంత్రి ప్రస్తుతం ప్రారంభదశలోగల ఇబ్బందులు, అడ్డంకులు త్వరలోనే తొలగిపోగల వన్నారు. త్రిభాషా పథకంలో సంస్కృతిచేర్చే విషయమై ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, విద్యార్థులు సంస్కృతాన్ని ప్రత్యేక పాఠ్యాంశంగా అభ్యసించదలచిన పక్షంలో, అట్టివారికి అన్ని విధాల ప్రోత్సాహం లభించగలదని అయన అన్నారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను అడిగినట్లు అయన వెల్లడించారు.

విద్యాపీఠం రైక్టర్ శ్రీ బి. ఆర్. శర్మ తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు.

శిక్షణ పొందుతున్న వారి తరపున శ్రీ విజయ రాఘవాచార్య సంస్కృతంలో మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. సంస్కృతాన్ని విశృంఖ పాఠ్యాంశంగా చేయాలని అందులో కోరారు.

విద్యాపీఠాన్ని ప్రముఖ విద్యా కేంద్రంగాను, పరిశోధనా కేంద్రంగాను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పిలేకరులతో చెప్పారు. ఇక్కడ విదేశ విద్యార్థులకోసం హాస్టల్ నిర్మాణం కూడా ప్రణాళికలో వున్నట్లు చెప్పారు.

బందరు పట్టణ అభివృద్ధి కృషి

శ్రీ సన్నాల వేణుగోపాలరావు ప్రభృతుల సేవలకు ప్రశంస

బందరు, అక్టోబర్ 8— స్థానిక పురపాలక సంఘ అధ్యక్షులు, కౌన్సిలర్ల పదవీకాలం అంతమొందిన సందర్భంలో వారి గౌరవార్థం స్థానిక పురపాలక కార్యాలయ నిబ్బంది. కమిషనర్ సంయుక్తంగా వీడ్కోలు సన్మానం జరిపారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సభకు చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షత వహిస్తూ తమ అయిదు సంవత్సరాల పరిపాలనలో తమతో సహకరించి పట్టణాభివృద్ధికి పాటుపడిన కౌన్సిలర్లకు, అధికారులకు, ప్రజలకు తమ కృతజ్ఞతను తెలిపారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ హరిశంకర్ సభికులకు స్వాగతం చెబుతూ తనతో పరిపాలనలో అన్ని విధములా సహకరించిన చైర్మన్, కౌన్సిలర్లు, ఆఫీసు మేనేజరు శ్రీ మండల సత్యనారాయణమూర్తి నాయుడు, తదితర నిబ్బందికి తన కృతజ్ఞత తెలిపారు.

ఈ అయిదేళ్ళ కాలంలో పట్టణంపొందిన అభివృద్ధిని వివరించే నివేదికను శ్రీ మండల సత్యనారాయణమూర్తి నాయుడు సమర్పించారు. కౌన్సిలర్లనందరిని పూలమాలతో సత్కరించారు.

ఉపాధ్యక్షులు శ్రీ ఆకునూరి రామారావు, శ్రీ న్యాయ నాగేశ్వరరావు, డాక్టర్ కుప్పా వెంకట్రామశాస్త్రి పరిపాలనా విధానంలో సాధించిన అభివృద్ధిని సమీక్షిస్తూ ప్రసంగించారు. కార్యదక్షుడైన చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావును అభినందించారు.

స్టేట్ మునిసిపల్ చైర్మన్ ఛాంబర్ కార్యదర్శి శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు ప్రసంగిస్తూ కౌన్సిలర్లు తమతమ వార్డులలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలుపరుచు కున్నారని, పోతే ప్రధానవీధుల సమస్య మిగిలిపోయినదని, స్పెషల్ ఆఫీసరుకాలంలో ప్రధాన వీధులన్నీ అభివృద్ధి చెందగలవని ఆశిస్తున్నానని అన్నారు.

స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులు, సభ్యులు తమ పదవులను చాలించిన సందర్భమును పురస్కరించుకొని వారి గౌరవార్థం మునిసిపల్ న్యాయ సలహాదారు శ్రీ కోకా నారాయణస్వామి నాయుడు విందు ఏర్పాటు చేశారు.

విజయవాడలో కార్మిక విద్యాకేంద్రం

విజయవాడ, అక్టోబర్ 8 — విజయవాడలో కార్మిక విద్యా ఉపకేంద్రంలో కార్మికోపాధ్యాయుల శిక్షణ పొందడానికి కృష్ణా, గుంటూరు, ఖమ్మం జిల్లాలలో గల పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు నిర్దిష్ట ఫారాలలో 15 వ తేదీలోగా కార్మికుల విద్యాశాఖ కేంద్రం విజయవాడ చిరునామాకు తమ పేర పంపాలని ఎడ్యుకేషన్ ఆఫీసర్ తెలియజేస్తున్నారు.

సభలు

గుంటూరు, అక్టోబర్ 8 — స్థానిక హిందూ కళాశాల నాటక సమితి ఆధ్వర్యాన స్వర్గీయ వల్లభజోస్యుల సుబ్బరాయ ప్రథమ వర్ధంత్యుత్సవాలు నేడు 8 వ తేదీనుంచి మూడు రోజులపాటు ఏకాదండయ్య పంతుల హాలులో జరుగుతవి. ఈ సందర్భంలో మొదటి రెండు రోజులు శ్రీ సుబ్బారావుపై నడక్సు, గోష్ఠి, మూడవ రోజు సాయంత్రం అయిదు గంటలకు స్మారక సభ వుంటాయి.



మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య బుధవారంనాడు విజయవాడ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

"వరద బాధితులను సత్వరం ఆదుకోవండి"

ప్రభుత్వానికి ప్రజాసంస్థలకు విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 8— కొల్లేటి వరద ప్రాంతాలలో గత రెండు రోజులుగా పర్యటించి వచ్చిన కృష్ణాజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు కొల్లేటి వరద పరిస్థితిని గురించి ఇలా ప్రకటిస్తున్నారు:

"కొల్లేరు చాలా ఉధృతంగా పొంగుతున్నది. ఏటి సంవత్సరాలలో ఇంతవరద రాలేదు. 1915లో ఉప్పుటేరు బ్రిడ్జివద్ద 9. 7 అడుగులు వరద రాగా, ఇప్పుడు 9. 4 అడుగులు వచ్చింది. ఇంకా పెరిగే సూచన వుంది. 1959లో మాత్రం 8.7 అడుగులు వచ్చింది.

"కైకలూరు తాలూకాలో కొల్లేటి వరదల వల్ల 32 గ్రామాలు పూర్తిగా జలమయమయినాయి. మూడు వేల ఇండ్లు దెబ్బతిన్నాయి. 30 వేల మంది నిరాశ్రయులైనారు. 50 వేల ఎకరాల వరిపైరు పూర్తిగా నష్టమయినది. వరి పైరుపై ఒక అడుగు నుంచి నాలుగు అడుగుల నీరు ప్రవహిస్తున్నది.

"మొత్తం 85 గ్రామాలకు ఈ వరదవల్ల నష్టంకలుగుతుంది. కైకలూరునుంచి ఆకివీడు రోడ్డు అనేక చోట్ల మునిగినది. కొన్ని చోట్ల రైలుకట్టకు సమానంగా నీరు ప్రవహిస్తున్నది. ఈ వరద తగ్గడానికి పది రోజులయినా పట్టవచ్చును. అందుచే పంటలు సర్వనాశనమయినట్లే భావిస్తున్నారు.

"నిరాశ్రయులైన ప్రజలకు సహాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అంటువ్యాధులు వ్యాపించకుండా ఆరోగ్యశాఖ తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాను."

శ్రీ ఘంటా కృష్ణమూర్తి విజ్ఞప్తి

బుడమేటి వరదల వల్ల నష్టపోయిన గ్రామాలలో పర్యటించి మోపర్రు, విజంరంపాడు, అరిసిరాల, చేదురుపాడు, పుట్టసుంట, పెదలింగాల, చినలింగాల, పోలాసివారిపాలెం, పదరవల్లి, రామాపురం, పెదవిరివాడ మొదలైన గ్రామాలలో ప్రజలకు నిలువనీడలేదని గానన మండలి సభ్యులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి తెలియజేస్తున్నారు.

శ్రీ జి. కృష్ణమూర్తితో పాటు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు కూడా వున్నారు. పదరవల్లి, అరిసిరాల, మోపర్రు గ్రామాలలో ఇప్పటికి వరదనీరు ప్రవహిస్తున్నదని ఆయన అన్నారు.

గుడివాడ తాలూకాలో ఈ వరదల వల్ల సుమారు 30 వేల ఎకరాల సర్వనాశనమైనట్లు అయన వివరించారు. గుడివాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు శ్రీ చలసాని నారాయణరావు అధ్వర్యాన అయిదు రోజులు వరద బాధితులకు భోజనం వండించి పంపారు. కైకలూరు తాలూకా ప్రాంతానికి గుడ్లవల్లేరు మిల్లర్స్ అసోసియేషన్ వారు బియ్యం సప్లయి చేశారు.

ప్రభుత్వం వారు ఇళ్లు పోయిన వారికి 30రిగి ఇళ్లు కట్టుకోడానికి ఆర్థిక సహాయం, పంట దెబ్బతిన్న గ్రామాలలో రెవిన్యూ సస్పెన్షన్, అయా గ్రామాలలో రెండవ పంటకు అనుమతించాలని శ్రీ కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

కైకలూరు తాలూకాలో 60 వేల ఎకరాలకు ముంపు

కైకలూరు తాలూకాలో వరదలవల్ల 60 వేల ఎకరాలు నీటమునిగి వున్నదని, ఇందులో 20 వేల ఎకరాలలో సగంపంట కూడా చేతికి వచ్చే స్థితిలోలేదని కైకలూరు తాలూకా వరద బాధితుల సహాయ సంఘం కోశాధికారి శ్రీ కొటికపూడి వీరరాఘవస్వామి తెలియజేస్తున్నారు.

32 గ్రామాలు నీట మునిగి, 30 వేలమంది నిరాశ్రయులైనారని, పశువులకు గ్రాసంలేక, ప్రజలకు తిండిలేక కటకట లాడుతున్నట్లు అయన వివరించారు.

నీటిమట్టం ఇంకా పెరిగే సూచన వున్నట్టు, గుడ్లవల్లేరు, కైకలూరు మండవల్లి మిల్లులవారు ఎంతో సహాయం చేశారని. ప్రజాసంస్థలు, దాతలు తిండి గింజలు, పశుగ్రాసం, వస్త్రాలు పంపి సహాయం చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం పడిపోయిన ఇండ్లకూలికి 30 ఈ నెల ఏడవ తేదీన అరెస్టు అయినారు.

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మహాసభలు

ఆహ్వాన సంఘం ఎన్నిక

విజయవాడ, అక్టోబర్ 8—ఆంధ్రప్రదేశ్ జాతీయ క్రైస్తవ మహాసభ కార్యకర్తల సమావేశం స్థానిక లంబాడిపేట ఆంధ్రకేసరి హరిజన బాయిస్ హాస్టల్‌లో జరిగింది.

సమావేశానికి శ్రీ అప్పికట్ల జోసఫ్ అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పలుతావులలో సంభవించిన వరదలవల్ల కలిగిన అపార నష్టానికి తమ గాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, ముఖ్యంగా మాచెర్లలో జరిగిన దారుణ సంఘటన, దానిలో మరణించిన కుటుంబాలకు సానుభూతి తెలియపరుస్తూ తీర్మానించారు.

ప్రముఖ సాంఘిక కార్యకర్తలు గూడూరు రామచంద్రుడు, దన్నాడ రామచంద్రరావు, వేమూరి రాంజీరావుగార్ల మరణాలకు తమ గాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ తీర్మానించారు.

ఈ నెల 25వ తేదీన జరుగు ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మహాసభలకు రావడానికి అంగీకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు గార్లను అభినందిస్తూ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి, ఏలూరు, గుంటూరు, దోర్నకల్, గుత్తి, విజయవాడ, నికింద్రాబాద్ బిషప్‌లనుకూడా మహాసభలకు ఆహ్వానించుటకు తీర్మానించారు.

ఈ మహాసభకు శ్రీ అప్పికట్ల జోసఫ్ అధ్యక్షతన 11 మంది సభ్యులతో ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేస్తూ తీర్మానించారు.

విజయవాడ వరద బాధితులకు జనసంఘంచే బియ్యం పంపిణీ

విజయవాడ, అక్టోబర్ 8— విజయవాడ పట్టణ జన సంఘం ఆధ్వర్యాన రామరాజ్య నగర్ (గట్టువెనుక)లో నిన్న రెండు బస్తాలు బియ్యం వరద బాధితులకు పంచిపెట్టారు. శ్రీయుతులు కొమరగిరి కృష్ణమోహనరావు, నిడుముక్కల నాగభూషణం, కూరపాటి కృష్ణమూర్తి, పి. కృష్ణమూర్తి, యక్కలి వెంకట కోటయ్యగార్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాజుపాలెం సమితిలో వరదదెబ్బతిన్న ప్రాంతాలు: అధికారుల తనిఖీ

సత్తెనపల్లి, అక్టోబర్ 8—రాజుపాలెం తహసిల్దార్ శ్రీ రామారావు గారలు పర్యటించారు. వరద సహాయచర్యలు తీసుకొంటున్నారు.

ఇందుపల్లి గ్రామానికి వరదతాకిడి

కృష్ణాజిల్లా ఇందుపల్లికి గత 40 సంవత్సరాలుగా ఎన్నడు రానంతటి వరద సమితిలోని వరదదెబ్బతిన్న ప్రాంతాలలో తహసిల్దార్ శ్రీ రామారావు గారలు పర్యటించారు. వరద సహాయచర్యలు తీసుకొంటున్నారు.

తహసిల్దార్ శ్రీ రామారావు గారలు పర్యటించారు. వరద సహాయచర్యలు తీసుకొంటున్నారు.

ఆకాశవాణి

శనివారం, అక్టోబర్ 10

(శక 1886 ఆశ్వయుజ 18)

విజయవాడ

(357.1 మీ 840 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 వాద్యబృందం, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ప్రాంజలి, 8.30 వోలేటి వెంకటేశ్వర్లు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1.00 రేడియో కళాశాల, 1.30 వార్తలు-వ్యాఖ్యలు, 1.50 తెలుగు వార్తలు, 2.00 బొమ్మరిల్లు. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుంచి రిలే), 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 చరిత్ర చేస్తున్న హెచ్చరికలు: ఆర్థిక రంగంలో, 7.45 నల్లపిల్ల. నాటిక, 8.00 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు, 8.45 లలిత సంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.25 విరామ సంగీతం. 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11.00 ఆంగ్లంలో వార్తలు, 11.05 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసారసమాప్తి.

హైదరాబాద్-ఎ

(405.4 మీ 740 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంకీర్తనం, 7.30 మండా బలరామశర్మ: వేణువు, 7.45 ఖవ్వాలీ, నాట్, 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.15 విజయవాడ వలె, 8.30 విజయవాడ వలె. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రేడియో కళాశాల (విజయవాడ నుంచి రిలే), 1.30 స్వరవల్లరి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 సుగం సంగీత్, 3.30 బాలానందం. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 6.20 హైదరాబాద్ బి వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ బి వలె, 7.30 చిత్రసీమ, 7.45 నాటిక (విజయవాడ నుంచి రిలే), 8.00 హైదరాబాద్ బి వలె, 8.45 ఈ మూసపు పాట: కె. బి. కె. మోహన్‌రాజు, 8.50 విరామ సంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11.00 ఆంగ్లంలో వార్తలు, 11.05 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(39.42 మీ 3355 కి లో సై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 2.01 ఎమ్. ఎల్. వసంతకుమారి, 2.10 ఆకాశవాణి బృందగానం. 2.30 నేతి శ్రీరామ శర్మ, 3.30 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 మండా బలరామశర్మ: వేణువు, 8.45 హైదరాబాద్ ఎ వలె, 9.15 జానపద గేయాలు, 9.30 హైదరాబాద్ ఎ వలె. 11.05 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ (720 కి లో సై)

ఉ॥ 6.45 మంగళగానం, 7.30 వి. ఎస్. గణపతి: క్లారినెట్, 8.00 మధుర గీతం. మ॥ 1.00 కదంబం, 1.30 గానమంజరి, 1.50 గీతమంజరి. సా॥ 2.25 జాహ్నవీ రంగనాథన్, 5.30 ఎస్. లలిత 7.30 నాగర్‌కోయిల్ ఎస్. హరిహర అయ్యర్, 8.45 శారదా భుజంగ స్తోత్రం. 9.00 చిత్రగానం, 9.30 అఖిలభారత కార్యక్రమం, 11.00 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3 మీ 1420 కి లో సై)

ఉ॥ 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు 7.30 దీక్షితర్ నవావరణ కృతి, 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.00 మద్రాస్ ఎ వలె, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు సా॥ 6.35 వి. ఎస్. గణపతి: క్లారినెట్, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వాద్య గోష్ఠి: దేవీకీర్తనలు, 8.30 ఎస్. లలిత, 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 ఆంగ్లంలో వార్తలు, 11.05 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

ఆయుర్వేద వైద్యులకు శిక్షణ

రాష్ట్ర ఫార్మశీల సంఘం అభ్యర్థన

విజయవాడ, అక్టోబర్ 8 — ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మశీల సంఘం కార్యవర్గ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

ఈ సమావేశానికి కవిరాజ మోహన్ అధ్యక్షత వహించారు. ఆయుర్వేద ఔషధములు తయారుచేయడానికి మంచి అనుభవం కలిగిన ఆయుర్వేద వైద్యులు దేశమంతటా వున్నారని, అటువంటి ఆయుర్వేద వైద్యులకు కేంద్ర ప్రభుత్వం తగిన శిక్షణ యిచ్చి వారిని ఆర్వేద ఫార్మశీలమీద తనిఖీ చేయించడానికి ఇన్‌స్పెక్టర్లుగా నియమింప వలసిందిగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణిని కోరుతూ తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన ఫార్మకోపియా సంఘం వారిచే తయారు చేయబడనున్న ఆయుర్వేద యునాని ఔషధముల ఫారమ్ కోపియా చిత్తు జాబితాను ఆంధ్ర ఆయుర్వేద బోర్డువారు పరిశీలించి కేంద్ర ప్రభుత్వ ఫార్మకోపియా సంఘం వారికి తగిన సలహా యిచ్చుటకు ఆంధ్ర ఆయుర్వేద బోర్డు వారిని కోరారు.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డువారు ఆయుర్వేద, యునాని ఔషధ నిర్మాతల నుంచి ఒక నిపుణుల సంఘమును ఏర్పాటు చేసి ఆయుర్వేద, యునాని ఔషధములవిషయంలో ఈ సంఘం వారితో తగిన సలహా సంప్రతింపులు చేసి తగిన నివేదికలు ఫారమ్ కోపియా సంఘం వారికి పంపాలని పేర్కొన తీర్మానంలో ఆయుర్వేదబోర్డు వారినికోరారు.

రామాపురంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం నిర్వహణ

ఖమ్మం, అక్టోబర్ 8 — సూదిమెళ్ళ సమితిలోని రామాపురంలో ఇటీవల మూడు రోజులపాటు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం నిర్వహించారు. సూదిమెళ్ళ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. రామసుబ్రయ్య శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎన్. శంకరరావు, కె. శాంతయ్య (ఎం. ఎల్. ఎ.) యు. నాగమయ్య, హబీబుద్దీన్ (బి. డి. ఓ.) ప్రభృతులు ప్రసంగించారు. ఎన్. ఇ. ఓ. శ్రీ ఎం. అప్పారావు స్వాగతం చెప్పారు. శ్రీ చంద్రశేఖరరావు వందన సమర్పణ చేశారు.

గార్లలో సాహిత్య గోష్ఠి

ఇటీవల గార్లలోని గ్రంథాలయంలో "తిక్కన సోమయాజి" రచనలపై గోష్ఠి జరిగింది. శ్రీ చిలకూరి శ్రీరామశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ చెన్నమాచారి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

నంద్యాలలో గాంధి జయంతి

నంద్యాల, అక్టోబర్ 8—

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ శ్రీ ఆత్మకూరు నాగభూషణం శెట్టి అధ్యక్షతన సమావేశమై గాంధి జయంతిని పిల్లల వందుగ దినోత్సవాన్ని నేడుకగా జరిపారు.

ఈ సందర్భంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు అటల బోటీలను ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి అధ్యక్షుడు శ్రీ ఎ. నాగభూషణంశెట్టి బహుమతి ప్రదానం చేశారు. పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎన్. మంగాచార్యులు వందన సమర్పణ చేశారు.

ఎన్. జి. ఓ. ల సభ

స్థానిక ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ శంకరరావు అధ్యక్షతన శ్రీ మహానందీశ్వరస్వామి దేవాలయంలో ఎన్. జి. ఓ. ల సభ జరిగింది.

ప్రస్తుతం ఆహార ధరలు విపరీతంగా పెరిగి జీవనోపాధి బహు కష్టమైపోతున్నదని, కాని ప్రభుత్వం ఎన్. జి. ఓ

పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగ పరిస్థితి

సర్వే జరపాలని ప్లానింగ్ కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8—

మూడవ ప్రణాళిక ముగిసేలోగా దేశంలోని పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగ పరిస్థితిని గురించి సమగ్రంగా సర్వే జరపాలని ప్లానింగ్ కమిషన్ ఆదేశించినట్టు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఎంతమంది నిరుద్యోగులున్నారన్న విషయమై సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ సర్వే నిర్వహిస్తారు.

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇక్కడ గణాంకశాస్త్రాల "ఎ పాయింట్, ప్రాయినింగ్" డైరెక్టర్ల సమావేశంలో ప్రసంగించారు.

ఈ సర్వే ఫలితంగా నిరుద్యోగ సమస్యకు చెందిన అన్ని విషయాలను పరిశీలించి సమగ్రమైన విధానం రూపొందించడం సాధ్యమవుతుందని తాను ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

నాల్గవ ప్రణాళిక కాలంలో వీధి లక్షలమందికి చేతి వృత్తులలో శిక్షణ నివ్వాలని తలపెట్టినట్టు పేర్కొన్నారు.

దీనివల్ల చేతి వృత్తుల శిక్షణ పథకం విస్తృతం కావడానికి ఎంతో అవకాశం వుంటుందని ఆయన అన్నారు.

గత 20 సంవత్సరాలు ఎంప్లాయ్‌మెంట్, ట్రయినింగ్ డైరెక్టరేట్ చేసిన కృషి, ఒక్క నాల్గవ ప్రణాళిక కాలంలోనే సాధించాలన్న లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన తెలిపారు.

ఉగాండా హైకమిషనర్

రాష్ట్రపతికి అధికార నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ అక్టోబర్ 8— ఇండియా మొదటి ఉగాండా హైకమిషనర్ శ్రీ జాన్ జెడ్డు; ఎం. కాంబా నిన్న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు తన అధికార నియామక పత్రాలను సమర్పించారు.

శ్రీ కాంబా ఈ సందర్భంలో మాట్లాడుతూ, ఇండియా, ఉగాండాకు కొన్ని విషయాలలో పోలికలు కలవని చెప్పారు.

భారత దేశంవల్లనే ఇక్కడి నాయకులు పరిపాలనవల్ల ఉగాండా ప్రజలకు అత్యంత గౌరవాభిమానాలు కలవనికూడా ఆయన అన్నారు.

న్యూఢిల్లీలో అంతర్జాతీయ విషయాల సంస్థ

భవనానికి రాష్ట్రపతిచే శంకుస్థాపన

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— ఇక్కడ అంతర్జాతీయ విషయాల అధ్యయన సంస్థ భవనానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న శంకుస్థాపన చేశారు.

రాష్ట్రపతి ఈ సందర్భంలో మాట్లాడుతూ విదేశ సమస్యలను గురించి చర్చించి, విదేశీ వ్యవహారాల మధ్య ఉద్రిక్తతను సడలించడానికి ఇటువంటి అంతర్జాతీయ సంస్థలు ఉద్దేశించబడినవని చెప్పారు.

ఈ సంస్థ స్థాపనలో నిస్వార్థంగా కృషి చేసిన మాజీ పార్లమెంటు సభ్యులు హెచ్. ఎన్. కుంజ్రూను డాక్టర్ రాధాకృష్ణన్ ప్రశంసించారు.

సమ్రూ భవనం అంతర్జాతీయ విషయాల అధ్యయన సంస్థ ప్రజాస్వామ్యానికి శ్రీ కుంజ్రూ చేసిన కృషికి శాశ్వత చిహ్నంగా నిలుస్తుందని ఆయన చెప్పారు.

శ్రీ కుంజ్రూ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం చెబుతూ, ఈ సంస్థ తొమ్మిది సంవత్సరాల క్రితం స్థాపించబడినదనీ, విశేషమైన విధంగా అభివృద్ధి చెందుతున్నదనీ చెప్పారు.

దీని వ్యవస్థాపకుల ఆశించిన అభివృద్ధి సాధించి చేరడానికి మరి కొన్ని సంవత్సరాలు పట్టుతుందని ఆయన తెలిపారు.

రాజస్థాన్‌లోని ధోల్‌పూర్, ఉదయపూర్ జిల్లాలలోని ఎనిమిది గ్రామాలు ఇటీవల గ్రామదానం కింద యిమిడినట్టు ఇంధోర్‌లోని సర్వోదయ వర్గాల వారు వెల్లడించారు.

ఎస్. డబ్ల్యు. ఎస్. చారిటీ ఫండ్ (లాటరీ)

(పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంవారి అనుమతి పొందినది)

ప్రతిపాదించిన ప్రజల బహుమతి రు. 1,30,000/-

మరియు 1225 ఇతర నగదు బహుమతులు

ఒక్కొక్క టికెట్ రు 1/- మాత్రమే

18 టికెట్లకు రు 10/- మరియు 54 టికెట్లకు రు 24/- మాత్రమే చెల్లించండి.

ముగింపు తేదీ: 25-11-64 డ్రా తేదీ: 6-12-64

విక్రయించే టికెట్ల ఫారములు అభ్యర్థనపై ఉచితముగా పంపబడును. విడి టికెట్లకు 15 న.పై అదనంగా పంపాలి. 25 పుస్తకములు కొన్నవారు ఆకర్షణీయమైన షరతులపై డిస్ట్రిబ్యూటర్‌గా నియమించబడవచ్చును. ఈ దిగువవారికి దరఖాస్తు చేయండి:

ఎస్. పాల్. చీఫ్ డిస్ట్రిబ్యూటర్

15, మహాత్మాగాంధీ రోడ్డు, కలకత్తా - 9.



Printed and Published by K. L. N. Prasad at Zebra Printers Ltd., Vijayawada-2.
Editor: Narla Venkateswara Rao

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కృషి

గాంధీగ్రామ్‌సభలో శ్రీ మురార్జీ ఉద్బోధ

గాంధీగ్రామ్, అక్టోబర్ 8—జాతీయ దాయంలో నూటికి 50 వంతులు వ్యవసాయంవల్ల లభిస్తున్నదనీ, వ్యవసాయేతర వృత్తులవల్ల ఆదాయం పెరిగినప్పుడు కాని అధ్యతన భావిలో తలసరి ఆదాయం పెంపొందలను మనం ఆశించడానికి వీలు లేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో తగు విద్యా సౌకర్యాలు మన్నగుణం లేని కారణంగా అక్కడి ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస వచ్చివేసే పరిస్థితి ఏర్పడుతున్నదనీ, దానిని నివారించడానికై గ్రామీణ ప్రాంతాలలో తగు విద్యా సౌకర్యాలు, రవాణా, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలుగచేయాలని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో విద్యుదీకరణ చాలా మందకొడిగా సాగుతున్నదని ఆయన చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సహకార సంఘాలుగా ఏర్పడి సమష్టిగా కృషి చేసినపుడే ఆ గ్రామాలకు ఎక్కువ సౌకర్యాలు లభించగలవని ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను విద్యావంతులను చేసి, వారికి ఆధునిక పద్ధతులను గురించి ఎంత ఉత్తమంగా తెలియజేయగలిగితే, అంత ఎక్కువగా వ్యవసాయోత్పత్తి పెరిగి పొందగలదనీ, అంతి సత్యంగా ఆర్థిక వృద్ధి సాధించగలమని ఆయన వివరించారు.

దీ గాంధీ గ్రామ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధనలు దేశంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలోను నెలకొల్పడం అవసరమని ఆయన చెప్పారు.

ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ జి. రామచంద్రన్ మాట్లాడుతూ, దేశంలోని 14 గ్రామీణ సంస్థలలో నాలుగింటికి యూనివర్సిటీ ప్రతిపత్తి ఇవ్వాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సిఫార్సు చేసిందనీ, గాంధీగ్రామ్ ఇన్‌స్టిట్యూట్ కూడా వీటిలో ఒకటి అవుతుందనీ తెలిపారు.

నెహ్రూ నియోజకవర్గం ఉపఎన్నిక

నవంబర్ 22 న పోలింగ్ జరపాలని నిర్ణయం

అలహాబాద్, అక్టోబర్ 8— శ్రీ నెహ్రూ నిర్యాణం వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి ఫుల్పూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి జరిగే ఉపఎన్నికకు కార్యక్రమం రూపొందించారు.

నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ అక్టోబర్ 24. అవసరమైతే పోలింగ్ నవంబర్ 22వ తేదీన జరుగుతుంది.

ఈ ఉపఎన్నికలో పోటీ చేయడానికి తన అభ్యర్థిని కాంగ్రెస్ ఇంతవరకు అధికారికంగా ప్రకటించలేదు.

సంయుక్త సోషలిస్టుపార్టీ శ్రీ సరిగ్‌రాం పైస్వాల్‌ను తన అభ్యర్థిగా ప్రకటించింది.

జన సంఘం ఇంకా తన అభ్యర్థిని నిర్ణయించలేదు.

వీరు కాక ఒకరిద్దరు ఇండిపెండెంట్ సభ్యులుగా పోటీ చేసే అవకాశం వున్నది. వీరిలో శ్రీ ఇందుదేవ్ ఒకరు.

శ్రీ జె. పి. ఎల్. గ్విన్

సివిల్ సప్లయిల శాఖ కమిషనర్‌గా నియామకం

హైదరాబాద్, అక్టోబర్ 8—రెవిన్యూ బోర్డు రెండవ సభ్యుడు జె. పి. ఎల్. గ్విన్‌ను శ్రీ ఇక్బాల్ సివిల్ సప్లయిల శాఖ కమిషనర్‌గా నియమించారు. శ్రీ గ్విన్ ఆహార, వ్యవసాయ శాఖ అడిషనల్ కార్యదర్శిగా కూడా వుంటారు.

సివిల్ సప్లయిస్ శాఖ డైరెక్టర్ ఎ. గోపాలకృష్ణన్ రెవిన్యూ బోర్డు స్పెషల్ అడిషనల్ కార్యదర్శిగా నియమితులైనారు.

ప్రజల స్వభావంలో మార్పు తెచ్చే కృషి

స్వచ్ఛంద సంస్థలు ప్రముఖ పాత్ర వహించాలని కేంద్రమంత్రి శ్రీ హఠీ సూచన

రాజకోట్, అక్టోబర్ 8—

ప్రజల నడవడికలో ముఖ్యంగా ముందు తరాలవారి స్వభావంలో మార్పు తేవడానికి స్వచ్ఛంద సంస్థలు కృషిచేయవలసిన సమయం వచ్చినదని కేంద్ర హోం వ్యవహారాల శాఖలో స్టేట్ మంత్రి శ్రీ జె. ఎల్. హఠీ నేడు సూచించారు.

స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, రోటరీవంటి సంస్థలు ఈ కృషిలో ప్రముఖ పాత్రను వహించవలసివున్నదన్నారు.

నేడు మనం విభిన్న రంగాలలో క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నామనీ, వివాదాలు, సంఘర్షణలు వంటివి శాంతియుతంగా పరిష్కారమయ్యే వాతావరణం నెలకొనవలసి వున్నదని ఆయన అన్నారు.

ప్రజలు ఒకరి పట్ల మరొకరు సుహృద్భావంతో వ్యవహరించడాన్ని నేర్చుకొనాలనీ, వివాదాలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవాలనీ ఆయన సూచించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలకు కావలసిన దుపాయాలన్నిటిని ప్రభుత్వం ఒక్కటే సమకూర్చడం సాధ్యం కాదని అందువల్ల స్వాతంత్ర్యసిద్ధి తర్వాత స్వచ్ఛంద సంస్థలు చరిత్రలో గణనీయమైన పాత్ర వహించవలసిన అవసరం ఏర్పడినదని హఠీ తెలిపారు.

ఆర్కాణంవద్ద రైల్వే వేగన్ పగల గొట్టడానికి యత్నం

పోలీసు కాల్పులలో ఒకని మృతి

వెల్లూర్, అక్టోబర్ 8—ఆర్కాణం రైల్వే యార్డులో మొన్న ఆహార ధాన్యాల వేగన్లను పగుల కొట్టడానికి ప్రయత్నించిన కొంతమందిపై రైల్వే రక్షణోద్యోగి కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు. గాయపడిన మరొక వ్యక్తి ఆసుపత్రిలో కోలుకొంటున్నాడు.

ఆహార ధాన్యాల వేగన్లను పగలకొట్టడానికి ఈ గుంపు ప్రయత్నించినపుడు, వారి ప్రయత్నాన్ని నిరోధించడానికి రైల్వే రక్షణోద్యోగి యత్నించగా, అతనిపై గుంపు రాళ్ళు రువ్వినదని, అప్పుడు ఆ ఉద్యోగి కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడని, మరొక వ్యక్తి గాయపడ్డాడని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ఎల్లా తెలియవచ్చింది.

శాంతి, భద్రతలను పరిరక్షించడానికి రిజర్వు పోలీసులను ఆర్కాణం పంపినట్టు ఉత్తర ఆర్కాట్ పోలీస్ సూపరింటెండెంట్ తెలిపారు.

కుచ్యేరులో బియ్యం వ్యాపారి గిడ్డంగిసోదా

రికార్డుల స్వాధీనం

కాకినాడ, అక్టోబర్ 8—స్థానిక స్పెషల్ కమర్షియల్ అసిస్టెంట్ శ్రీ ఎస్. శివరావ్ కుచ్యేరులో ఒకధాన్యం, బియ్యం వర్తకుని గిడ్డంగి, ఇల్లు సోదాచేసి రికార్డులు మొదలయినవి స్వాధీనం చేసుకొన్నారు. స్థానిక సరఫరాపుల్లా మేజిస్ట్రేట్, మున్సిఫ్ మేజిస్ట్రేట్ జరిపేసిన "సెర్చి వారంట్"తో ఈ సోదా జరిపారు. ఆ రికార్డులలో జమలోకి రాని వ్యాపారం వున్నట్టు తెలుస్తున్నది.

జిల్లాలో పదిహేనుమంది జమలోకిరాని లక్షలాది రూపాయల వ్యాపారం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

రాజధాని న్యూస్ రీల్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8— ఆంధ్ర సారస్వత పరిషత్ వారిచే నిర్వహింపబడే తెలుగు పండితుల శిక్షణ తరగతులు అక్టోబర్ 19 వ తేదీ సాయంత్రం అయి గంటలకు ఇక్కడ పరిషత్ ఆవరణలో ప్రారంభమవుతాయి. ఈ సందర్భంలో జరిగే సభకు విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎల్. బుల్లయ్య అధ్యక్షత వహిస్తారు. విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్తా ప్రారంభోత్సవం చేస్తారు.

* * *

లోగడ హిమాయత్‌నగర్‌లో వున్న నవ్య సాహితీ సమితివారి గ్రంథాలయాన్ని చిక్కడపల్లి జన్‌స్టాండ్ వెనుకకు మార్చడం జరిగింది.

* * *

ఇంటర్‌నగరాలలోని కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం రోడ్డు రవాణా సంస్థవారు గత అయిదవ తేదీనుంచి కొత్త మార్గాలలో 13 బస్సులు నడుపుతున్నారు. ఈ బస్సులు అన్ని ప్రధాన ప్రాంతాల నుంచి బయలుదేరి అయా కళాశాలల వరకు వెడతాయి.

ప్రభుత్వ గిడ్డంగుల నుంచి సప్లయి చేసే ఎర్రగోధుమలను, ఇంట నగరాలలో నెలకొల్పిన 20 గోధుమ దుకాణాలద్వారా నిజామాబాద్ జిల్లా రైస్ సిండికేట్‌వారు వంపిణీ చేస్తున్నారు. 20 డిపోలను నెలకొల్పడంద్వారా గోధుమ వంపిణీని సిండికేట్ చేపట్టినట్టు ఒక ప్రతినిధి చెప్పారు.

ఈ సిండికేట్ వారు గత ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 19 వ తేదీ వరకు 6,577 కిలో గ్రాముల గోధుమలు విక్రయించారు. గోధుమలు సప్లయి లేనందున కొద్ది రోజులు డిపోలను మూసివేశారు. అయితే తిరిగి అయిదు రోజుల నుంచి విక్రయాన్ని ప్రారంభించారు. మనిషికి రోజుకు ఒక కిలో నుంచి మూడు కిలోగ్రాముల వరకు గోధుమలు విక్రయిస్తున్నారు. నిజామాబాద్ రైస్ సిండికేట్ డిపోలు గాక, 200 చౌక డిపోలలో కూడా గత ఒక తవ తేదీ నుంచి గోధుమలు అమ్ముతున్నారు.

* * *

మాధురి మోటార్స్ (హైదరాబాద్) యజమానులకు, కార్మికులమధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారానికై ప్రభుత్వం హైదరాబాద్ లేబర్ కోర్టుకు నప్పగించింది.

కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ వైఖరి

శ్రీ డాంగే వివరణ

క్విలన్, అక్టోబర్ 8 — కేరళలో రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించడానికి ఆర్. ఎస్. ఎ., ఎస్.ఎస్.ఎ. ఇతర పురోగమన శక్తులతో చేతులు కలపడానికి సిద్ధంగా వున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు ఎస్. ఎ. డాంగే నిన్న ఇక్కడ చెప్పారు.

అయితే కాంగ్రెస్‌లో ప్రతికూలవర్గం వారు, ముస్లిం లీగ్‌వంటి మత సంస్థలతో మాత్రం చేతులు కలవబోమని ఆయన తెలియజేశారు.

శ్రీ డాంగే నిన్న రాత్రి ఇక్కడొక బహిరంగ సభలో మాట్లాడుతూ, తాము అన్ని స్థానాలు కోల్పోయిన సరే, ఈ నిర్ణయంలో మాత్రం మార్పు వుండబోదని ఆయన ప్రకటించారు.

యు. పి లో 234 మంది ధాన్యం వర్తకుల అరెస్టు

లక్నో, అక్టోబర్ 8—ఉత్తరప్రదేశ్‌లోని 234 మంది ఆహార ధాన్యాల వర్తకులపై రాష్ట్రప్రభుత్వం ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకున్నది.

ఇండియా రక్షణ నిబంధనాల క్రింద ఈ అరెస్టులు జరిగాయి.

అక్రమంగా నిల్వచేసిన గోధుమను వెలికి తీయించడానికి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన దాడుల ఫలితంగా ఈ చర్య తీసుకున్నారు.

వారిపై కేసుల విచారణ పూర్తి అయ్యే వరకు వారి లైసెన్సులను రద్దు చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో అయిదువేలమంది ఆహార ధాన్యాల వర్తకులున్నారు. సంఘ విద్రోహ కార్యకలాపాలకు దిగేకొందరు వర్తకుల లైసెన్సులు రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలియవచ్చింది.

వరద బాధితులకు వస్త్రదానం

హైదరాబాద్ వ్యాపారులచే పదివేల విరాళం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8— మాచెర్ల, విజయవాడ వరద బాధితులకు బట్టలు పంపిణీ చేయడానికి, ఇంట నగరాలలోని వర్తకులు పదివేల రూపాయల విరాళ మిచ్చారు. హైదరాబాద్, సికిందరాబాద్ బియ్యం బోకు వర్తక సంఘం, తదితర సంఘాల వారు ఈ విరాళాలు ఇచ్చారు.

హైదరాబాద్, సికిందరాబాద్ హోటల్ యజమానుల సంఘం వారు వరద బాధితుల సహాయార్థం పదివేల రూపాయలకు చెక్కును ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి సమర్పించారు.

గవర్నర్ విరాళం

హైదరాబాద్, అక్టోబర్ 8— మాచెర్ల వరద బాధితుల సహాయార్థం, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్లై అయిదు వేల రూపాయలు విరాళ మిచ్చారు.

వరద ప్రాంతాలలో జనసంఘ నాయకుని పర్యటన

విజయవాడ, అక్టోబర్ 8— అఖిల భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ ఢిల్లీ నుంచి బొమ్మిదవ తేదీన ఉదయం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వరదల వల్ల నష్టపడిన ప్రాంతాలను వారు సందర్శిస్తారు. ముఖ్యంగా మాచెర్ల, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతం, కృష్ణా తదితర జిల్లాలలో వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో వారు పర్యటిస్తారని శ్రీ జి. వి. ఎల్. నరసింహారావు తెలియజేస్తున్నారు.

రాష్ట్ర వాక్ఫ్‌బోర్డుకు కొత్త సభ్యుని నియామకం

హైదరాబాద్, అక్టోబర్ 8—శ్రీ మహమ్మద్ ఉస్మాన్ రాజీనామా చేసిన స్థానంలో ఆంధ్రప్రదేశ్ వాక్ఫ్‌బోర్డు సభ్యుడుగా శ్రీ మహబూబ్ బియాన్ (రిటైర్డ్ ఐ.ఎ.ఎస్ అధికారి) ను నియమించారు.

గుంటూరులో ఎ.ఐ.సి.సి. ఆహ్వాన సంఘం సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, అక్టోబర్ 8— ఇక్కడ జరుగనున్న ఎ. ఐ. సి. సి. మహాసభల ఆహ్వాన సంఘం కార్యవర్గ సమావేశం అక్టోబర్ 10 వ తేదీ ఉదయం 10.30 గంటలకు గాక సాయంత్రం నాలుగు గంటలకు బి. ఐ. టి. గెస్ట్‌హౌస్‌లో జరుగుతుందని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సీదారెడ్డి ఇక్కడ ఒక పత్రికా ప్రకటన చేశారు. కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

అదేరోజున మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సమావేశ మవుతుంది. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు శ్రీకాకుళంజిల్లా పాలకొండ నియోజకవర్గంనుంచి జరుగనున్న ఉప ఎన్నికకు ఆ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయిస్తారు. శ్రీ కొత్తపల్లి పున్నయ్య తన సభ్యత్వానికి రాజీనామా చేసినందున ఈ ఉపఎన్నిక అవసరమయింది.

మహాసభ సన్నాహాలు

ఇక్కడ జరిగే ఎ. ఐ. సి. సి. మహాసభకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్టు ఆహ్వాన సంఘం సమాచార, ప్రచార సంఘం కన్వీనర్ శ్రీ చావలి సూర్యనారాయణ తెలియజేశారు. శ్రీ ఎం. సత్యనారాయణ నాయకిత్వాన సేవాదళ్ అధికారులు శిక్షణ జరుగుతున్నదని శ్రీ సూర్యనారాయణ పేర్కొన్నారు.

ఢిల్లీ, హైదరాబాద్, మద్రాస్‌లనుంచి ప్రతినిధులు రావడానికి వీలుగా ఒకటి లేదా రెండు సరాసరి బోగీలు నడపడానికి రైల్వే అధికారులు అంగీకరించారు.

ప్రథమశ్రేణి హిందీ పండితుల నియామకం

విద్యాశాఖ పరిశీలిస్తున్నదట

హైదరాబాద్, అక్టోబర్ 8—హయ్యర్ సెకండరీ, బహుళార్థ సాధక పాఠశాలలలో ఒక టవ గ్రేడ్ హిందీ పండితులను నియమించే విషయం విద్యాశాఖ పరిశీలిస్తున్నట్టు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

తెలంగాణా ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక భత్యం మంజూరు చేస్తూ త్వరలో ఉత్తర్వులు జారీచేయబడతాయని తెలియవచ్చింది.

(1 వ పేజీ తరువాయి)

దానికి సోంబే ఇక్కడకు వచ్చారు. కయిరో నగరానికి దెలుపలగల భవనంలో సోంబే దాదాపు కైదీవలె నిర్బంధితుడై వుండిపోయారు.

కయిరోలోని కాంగో రాయబార కార్యాలయానికి కూడా పోలీసు కావలా ఏర్పాటు చేయబడింది.

సోంబే విడిది చేసిన భవనం చుట్టూగల రహదారులను కూడా మూసివేశారు. తన దేశం ప్రతినిధివర్గ సభ్యులను కలుసుకొనడానికి మాత్రం సోంబేకు అనుమతిచ్చారు.

కాని సోంబే మాత్రం బయటి భవనాన్ని విడిచి బయటకు రావడానికి అనుమతివ్వలేదు.

కాంగోలోని ఈజిప్టు, అల్జీరియన్ రాయబార కార్యాలయాలకు మొన్న అక్కడి ప్రభుత్వం పోలీసు కావలా ఏర్పాటు చేసింది. ఈ చర్యను ఉపసంహరిస్తున్నట్టు కాంగో ప్రభుత్వం నిన్న ప్రకటించినట్టు లియోపాల్డ్‌విల్ నుంచి సమాచారం చేరింది.

లియోపాల్డ్‌విల్‌లోని ఈజిప్టు రాయబార కార్యాలయోద్యోగులు కయిరోకు తిరిగి రావడానికి కాంగో ప్రభుత్వం తగుభద్రత ఏర్పాట్లు చేయనంత వరకు, సోంబేను విడిచి పెట్టేందు లేదని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం సోంబేకు తెలియజేసింది.

ఈజిప్షియన్ గాలిగుమ్మటందళం పైనికులు సాయుధులై సోంబే విడిచి చేసిన భవనం చుట్టూ కావలా వున్నారు.

అలీన రాజ్యాల శిఖరాగ్ర సభ ఇక్కడి యూనివర్సిటీ భవనంలో నేటి ఉదయం తిరిగి ప్రారంభమైనది. ఈ సమావేశానికి లిబియా రాకుమారుడు హసన్ అల్-రెడా అధ్యక్షత వహించారు.

నేడు 18 మంది ప్రసంగించ గలరని అధ్యక్షుడు ప్రకటించారు.

చేనేత పరిశ్రమకు కేటాయించిన మొత్తాలు

ఇతర వస్త్రులకు నుళ్ళిస్తున్నందుకు హైదరాబాద్ గోష్ఠిలో నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8 — చేనేతకు కేటాయించిన మొత్తాలను ఇతర వస్త్రులకు మళ్ళిస్తున్నందుకు ఇటీవల ఇక్కడ జరిగిన అఖిల భారత ఎపెక్స్ చేనేత సహకార సంఘాల ప్రతినిధుల గోష్ఠిలో అభ్యంతరం తెలిపారు.

చేనేత పరిశ్రమలో మరమగ్గాలను ప్రవేశపెట్టే అంశంపై ఈ గోష్ఠిలో ప్రవేశపెట్టిన తీర్మానం బలిత్యాన్ని వ్యక్తపరుస్తూ ఆంధ్ర ప్రతినిధి శ్రీ టి. రామకృష్ణయ్య పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. ఈ తీర్మానాన్ని తాను బలపరచబలనని ఆయన పేర్కొన్నారు. చేనేత రంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్టడానికి ముందు, పేరలు, కొత్త వస్త్రుల ఉత్పత్తిని చేనేతకు కేటాయించే షరతు వుండాలని శ్రీ టి. రామకృష్ణయ్య చేసిన సూచనను, తర్వాత భర్జనల అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘాల వాటాధనం సమకూర్చడంలో ప్రభుత్వం కూడా పాల్గొనాలని ఆంధ్ర ప్రదేశ్ హ్యాండ్‌లూమ్స్ డైరెక్టర్ శ్రీ జి. జోసెఫ్‌రెడ్డి చేసిన సూచనను ఆమోదించారు.

రెండవ ఎక్స్ టైల్‌పేజ్ బోర్డులో సహకార నూలు మిల్లుల వారికితగు ప్రాతినిధ్యం యివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

విద్యుద్ఘాతంవల్ల ఇద్దరి మృతి

హైదరాబాద్ సమీపంలో దుర్ఘటన

హైదరాబాద్, అక్టోబర్ 8— ఇక్కడకు 22 మైళ్ళలోని కందివద్ద టెలిగ్రాఫ్‌లైన్‌పై పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు మరణించినట్టు ఒక కార్మికుడు స్వల్పంగా గాయపడినట్టు నిన్న ఇక్కడకు అధికార సమాచారం ద్వారా తెలుస్తున్నది.

తంతి తపాలా శాఖకు చెందిన ఈ కార్మికులు స్తంభంపై వుండగా ఈ దుర్ఘటన సంభవించింది. గాయపడిన కార్మికుని చికిత్సనిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి పంపారు.

యాదవ మహాసభ కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8 — ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ అధ్యక్షుడు శ్రీ డి. ఆనందయ్య యాదవ్ 1964-65 సంవత్సరానికి కార్యవర్గానికి ఈ దిగువ వారిని నియమించారు.

శ్రీయుతులు టి. మల్లయ్య యాదవ్, జి. గండయ్య యాదవ్, బి మల్లయ్య యాదవ్ (ఉపాధ్యక్షులు). జె. కోటేశ్వరరావు యాదవ్ (ప్రధానకార్యదర్శి) జి. వెంకటేశ్వరరావు యాదవ్, అవుల వీరరాఘవయ్య యాదవ్, జె. పాపయ్య యాదవ్ (కార్యదర్శులు), డి. ధనులాల్ యాదవ్ (కోశాధికారి), మరి 25 మంది కార్యవర్గ సభ్యులు

రుద్రపూర్ శరణార్థుల శిబిరంలో అల్లర్లు: 24 మందికి గాయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 — ఉత్తరప్రదేశ్‌లోని రుద్రపూర్‌లోని శరణార్థుల శిబిరం నిర్వాహకులపై శరణార్థులు కొంతమంది రాళ్ళు రువ్వగా 24 మంది గాయపడ్డారని నిన్న ఇక్కడకు అందిన అధికార వార్తవల్ల తెలియవచ్చింది.

శరణార్థులకు నప్పగించిన పనిని నిర్వహించడానికి వారు వ్యతిరేకించినందువల్ల వారికి ఇచ్చే భత్యం తగ్గించినందుకు ఈ అల్లరి జరిగిందని తెలుస్తున్నది.

శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి వచ్చిన పోలీసులు పదిమంది శరణార్థులను ఈ సందర్భంగా అరెస్టు చేశారు. ఇపుడు పరిస్థితి ప్రశాంతంగా వుంది.

శ్రీ రఘుపతి వెంకటరత్నంనాయుడు శతజయంత్యుత్సవం

15 వ తేదీన హైదరాబాద్‌లో రాష్ట్రపతి అధ్యక్షతను సభ

హైదరాబాద్, అక్టోబర్ 8—స్థానిక రవీంద్ర భారతిలో 15 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి శతవార్షిక జయంత్యుత్సవ సభ జరుగుతుందని, ఉత్సవసంఘం కార్యదర్శి శ్రీ తారకం తెలియజేస్తున్నారు.

ఈ మహాసభకు రాష్ట్రపతి రాధాకృష్ణన్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి, సాంస్కృతిక శాఖ మంత్రి ఉపన్యసిస్తారు. తర్వాత గానసభ జరుగుతుంది.

చోరి నేరానికి 15 నెలల శిక్ష

ఖాజీపేట రైల్వే మేజిస్ట్రేటుచే విధింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8—ఒక రైలులో మొదటి తరగతి ప్రయాణీకుల పెట్టెలో నాలుగు వేల రూపాయల నగదు,